Printed by

V. VENKATESWARA SASTRULU

of V. RAMASWAMY SASTRULU & SONS,

at the 'VAVILLA' PRESS

Madras—1937.

పీ ఠి క.

ఈనిరంకుశోపాఖ్యానము రచించినమహాకవి రుద్రయ్య, స్వర్ణకారుఁడు (కమసాలి), ఇంటిపేరు కందుకూరివారు. ఇతని తండ్రి పెదలింగన్న, తల్లిపేరు దెలియుట కేయాధారము లేకున్నను జతుర్థాశ్వాసాంత పద్యమునందు 'సాధ్వీశతవినుత చెన్నమాంబాసుత' అని సోమేశ్వరునకు విశేషణము వాడినందున నీచెన్నమ్మ తల్లి యనియు, నీమె సోమేశ్వరువరప్రసాదంబున రుద్రయను బుత్త్రుఁగాఁ బడసియుండవచ్చుననియుఁ దోఁచుచున్నది ఈతనినివాసస్థలము నెల్లూరిమండలమునందలి కందుకూరను గ్రామము ఈతనివంశమువార లిప్పటికి నాయూర నున్నట్లు తెలియుచున్నది ఇతఁడు గుంటుపల్లి. భాస్కరుని కాలమువాఁడగుటచేఁ గ్రీ శ 1620 ప్రాంతమువాఁడని కవుల చరిత్ర నుడువుచున్నది ఇక్కవి నిరంకుశోపాఖ్యానమే కాక సుగ్రీవవిజయమను మఱియొక ప్రబంధమును గూడ రచించెను. ఆగ్రంథమునుగుఱించి యీకావ్యమునందుఁ బ్రశంస సేయకుండుటవలన నీకబ్బము రచించినపిదప దానిని రచించిన ట్లూహింపవలసి యున్నది.

ఇతం డాశ్వాసాంతగద్యమునందు 'పెదలింగ జేసి డేర్భాభర్ణవపూర్ణిమాత్రేయ' యని వక్కాణించి

తొల్లిటికవులెల్లరు మాతృగర్భము నర్ణవమునకుంబోల్చి తాము చంద్రులమని చెప్పియుండిరే కాని యీలాగునఁ జెప్పలేదు. ఇట్లు నుడువుటకు నేదేని పూర్ణాభిప్రాయము కవి మనమున నుంచుకొనియుండు ననవలసియున్నది. ఊహింప విద్వజ్జనులు ప్రార్థితులు. ఈగ్రంథమును గందుకూరి సోమేశ్వరనాథునికిం గృతి యిచ్చెను. ఈకవి స్వర్ణకారుం డయ్యును నిప్పటిగుంటభి మాన దుర్విదగ్ధులవలెఁ గాక యత్యంతము దేవబ్రాహ్మణ భక్తియు, ఆస్తిక్యముఁ గలిగినవాఁ డనుటను నీతనిగ్రంథమునం దచ్చటచ్చట సమయోచితముగ వర్ణింపఁబడినపద్యంబులే చాటుచున్నవి. ఈతనికవిత్వము మిక్కిలి రసవత్తరమును, మృదుమధురపదభూయిష్ఠంబును, కౌశికవృత్తి ప్రవిష్టంబును, ద్రాక్షాపాకోపశోభితంబును నై పఠితృశ్రోతృజనంబుల హృదయంబుల మహానందాంబుధి నోలలాడించుచున్నది. ప్రౌఢపద ప్రయోగమును, సమాససంవిధానచాతుర్యమును బట్టిచూడ నీతనివ్యాకరణశాస్త్రపాండిత్య మపారమని తోఁచుచున్నది. వర్ణనాసందర్భములయందు సమయానుగుణముగఁ జక్కని లోకోక్తుల నిముడ్చి రసభావాదులఁ బోనాడక స్వభావోక్తిని వర్ణించుకవులలో నితని నెవ్వరుఁ బోలరనఁ దగును. ఈగ్రంథమున విటజనులవేషభాషలును వారిపై వేశ్యకాంతలు ప్రయోగించు మాయోపాయంబులును నెంత ముచ్చటగ మ్యముగ వర్ణింపఁబడి యున్నవో చూడుఁడు. ఈ నెట్టివేశ్యాలంపటుఁ డైనను జక్కఁగఁ జ

యర్థము గ్రహించినచోఁ దోడన వారియం దాతనికి రోఁత జనించుట యబ్రము గాదు. ఈతని కవిత్వముగుఱించి సక్రమముగ నెంతేని వ్రాయవలసియున్నను దీఱిక లేమిఁ గాలాంతరమున నగుఁగాకయని మందూకప్లుతి యొనర్చినందుల కెంతయుఁ జింతగనే యున్నది. ఈగ్రంథమునందలికథ తెనాలి. రామకృష్ణునిపాండురంగమాహాత్మ్యములోని నిగమశర్మకథ ఛాయ ననుసరించియున్నది ఆదికావ్యమగు శ్రీరామాయణము పితృభక్తి, యాశ్రితసంరక్షణము మున్నగునీతులనువలె, మృదుమధురముగాఁ బ్రియురాలు మందహాసముచేఁ గ్రేగంటిచూపులచేఁ గచకుచవిక్షేపణములు మున్నగువిలాసములచేఁ బ్రియుని మనము నొవ్వనిరీతిఁ దనయిష్టమును దెలియంజేయున ట్లీకావ్యము 'లోకములో నెంతధనికుఁ డైనను వేశ్యాలోలుఁ డేని నిష్కదరిద్రుఁ డై మహావమానమునం బడి చెడు ననియు, మౌర్ఖ్యము చేత నేనియు భగవద్భక్తి గల్గినచో దరిద్రుఁడైనను భగవత్కటాక్షంబున నత్యంతైశ్వర్యసంపన్నుఁ' డగుననియు —నిట్టినీతుల మనోహరముగ బోధించుచున్నది.

కావున రసికాగ్రణులు నీతిబోధకములును, రసవత్తరములును, సలక్షణములు నగునిట్టిమహాకావ్యంబుల గ్రహించి చక్కఁగఁ జదివి, కాకితములుమున్నగునవి చతుర్గుణితక్రయధనమునకు సైతము దొరకని ప్రకృతఘోరయుద్ధసమయంబునఁ —డ సంస్కృతాంధ్రభాషాపోషణబద్ధదీక్షు లగుటం జేసి


వ్యయప్రయాసముల కోర్చి ప్రాచీనంబులగు సద్గ్రంథంబులఁ బ్రకటించుచున్న బ్రహ్మశ్రీ వావిళ్ల. రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్‌వారికి మిగులనుత్సాహంబుఁ గలుగంజేయుచు, గ్రంథవిషయవిమర్శనంబునఁ బురాతనాధునాతనగ్రంథరస వైలక్షణ్యమును గనుఁగొని, యథాయథా పాండిత్యులు బుధు యానందింతురుగాత యని యెంతయు ధీమంతులఁ బ్రార్థించుచున్నాఁడ.

శ్రీమదుత్పల కౌశిక వేంకటనరసింహాచార్యులు



నిరంకుశోపాఖ్యానము

పీఠిక.



శ్రీ భాషారమణీవిమృష్టపదరా
జీవోత్తమాంగార్చ్యుఁడా
ర్యాభామాపరిణేత సర్వజగదా
రాధ్యుండు మూర్తిత్రయీ
శోభాకందము కందుకూరినగరీ
సోమేశ్వరస్వామి లో
కాభీష్టంబు లొసంగుఁగాతఁ గరుణా
యత్తైకచిత్తంబునన్. 1

సీ. పక్షిరాతేజిపై నెక్కినయభ్యాసి
చాణూరుఁ ద్రుంచినసత్యరాశి
సిరిమనోధనము ముచ్చిలినకన్నపుదొంగ
గొల్లచేడెలతోడుకోడెకాఁడు
భువనమంతయుఁ గన్నపుత్త్రుఁ గాంచినతండ్రి
స్వర్ణాంబరముఁ గట్టు వన్నెబెట్టు
పారస్త్యభోగిపైఁ బవళించుసుఖవాహి
పరమపదం బేలుపాదుసాహి

తే మానవులకెల్ల నిజపదస్మరణమాత్ర
నైహికాముష్మికము లిచ్చునట్టిదాత
కందపురజనార్దనుఁడు భీకరవిరోధి
మర్దనుఁడు భక్తలోకంబు మనుచుఁగాత. 2

క శతకోటికల్పవాటీ
శతకోటిద్యుతుల నవ్వసతి గల్గినయా
చతురాస్యు నఖిలవిద్యా
చతురాస్యుఁ దలంతుఁ గావ్యసర్గంబునకున్. 3

సీ. చంద్రరేఖాసమాసంగరంగన్మౌళి
శోభితహారవక్షోజపాళి
శమదమాన్వితమనస్సమధూళిసుమధూళి
లసమాననానాకళాప్రతోళి
ప్రతిపక్షరాక్షసప్రాణానిలవ్యాళి
దీప్రానుకంపారసప్రణాళి
రాజీవగేహాసరస్వతీముఖ్యాళి
నతజనవ్రాతమానసమరాళి
తే. రాజశేఖరచేతఃపయోజహేళి
సకలనిగమార్థకుసుమభాస్వన్మధూళిఁ
జిరకృపాలోకపోషితసేవకాళిఁ
గాళిఁ బ్రణుతింతు సుపదరిం[illegible]లిను. 4

ఉ ఏలికసానియై యనిమిషేంగనిభాస్యల కాదనంబుతో
వాలికచూపులం బనులపై పురికొల్పు సమస్తదేవతా
పాలికఁ జంద్రజూటసులపాలిక[illegible]జపాళికం
గాళికఁ బాదసేవకశిఖావళికాళికఁ బ్రస్తుతించెదన్. 5

సీ. కొమ్ముపై సవతిఁ గైకొని నిల్చె నని నాథు
ఱొమ్ముపై నిల్చె నారూఢిమహిమ
నఖిలలోకాధీశుఁ డగునాయకుని దెచ్చి
యిల్లటం బిచ్చి పుట్టింట నిలిపెఁ
దన పేరు మున్నుఁగా ననిమిషాదులచేతఁ
బ్రణుతింపఁగాఁ జేసెఁ బ్రాణవిభుని
వినమజ్జనులఁ బ్రోవ నొనరించెఁ బతివాలుఁ
గన్నుఁదామరలందుఁ గాఁపురంబు
తే. చక్కఁదనమున నీరేడుజగములందు
సవతుఁగాంచనిసుతుఁగాంచె ధవునికరుణఁ
దలఁపఁజెల్లదె గుణధన్యఁ గలుషశూన్య
సాధుమాన్యఁ గృపానన్య జలధికన్య. 6

శా. భూషామౌక్తికకాంతిదేహరుచితోఁబోరాటమాడన్ మరు
ద్యోషారత్నకిరీటఝాటసుషమాయోయుజ్యమానాంఘ్రిని
శ్శేషశ్రీ విరిదమ్మిగద్దియ సమాశ్లేషింపఁ గొల్వుండు నా
భాషాదేవిఁ దలంచెదన్ రసలసద్భాషావిశేషార్థినై. 7

ఉ. చెక్కిటఁ బత్త్రవల్లరి సృజింపఁగఁ బూని మనోజకేళి నా
యక్కఱ దీర్పవే యనుచు నక్షరపంక్తి లిఖింపఁగాఁ దద
న్యక్కృతకైతవంబు హృదయంబున నారసి ప్రాణనాథుతో
నొక్కపిసాళినవ్వు ననలొత్తఁగ నవ్వేడువాణిఁ గొల్చెదన్.

ఉ. శుష్కవచశ్శిలాతతుల సూటిగఁ జూచి మహాకవిశ్రవ
శ్శష్కులికావిదారణము సల్పఁగ నేర్చినజాణలార మీ
ముష్కరతాసమున్నతికి మ్రొక్కెద నారొడఁ జూపరాకుఁడీ
దుష్కవులార సాధుజనదూషణభూషణభూషితాత్ములై. 9

క. అని యిట్లు దేవతాప్రా
ర్థన మాపాదించి గుఁపలఁ బ్రణుతించి పురా
తనకవుల నెంచి దుష్కవి
జనపశువుల నోసరించి సమ్మద మొదవన్ 10

వ. ఏ నొక్క మహాప్రబంధంబు సేయ నూహించుచున్న సమయంబున. 11

సీ. శార్దూలచర్మమో జాళువాచేలయో
కాని నిద్దపుమేనఁ గట్టినాఁడు
కమనీయభస్మమో గంధచూర్ణమొ కాని
వాసనల్ వెదఁజల్లఁ బూసినాఁడు
ధవళభుజంగమో తారహారమొ కాని
మృదుతరగ్రీవ ధరించినాఁడు
తతజటాజూటమో ధమ్మిల్లమో కాని
పోలుపార నొదలఁ బూనినాఁడు
తే. చంద్రఖండంబొ పుష్పగుచ్ఛంబొ కాని
మూర్ధసీమ నతిప్రేమ ముడిచినాఁడు
జంగ మొక్కఁడు నిర్జితానంగమూర్తి
నిదురవోవంగ వచ్చి నాయెదుర నిల్చె 12

క. నిలిచినఁ దచ్చరణాంబుజ
ములకు ననేకప్రణామములు సేసి కృతాం
జలినైన నన్నుఁ గని కో
మలవిరళగభీరధీరమధురోక్తులఁ జేన్. 13

వ. కవీంద్రా సమసరసనిస్తంద్రంబుగా నీవు సృజింపంబూనిన కావ్యకన్యకాలలామంబున కుంకువగా నాయురారోగ్య

మహాభాగ్యంబు లోసంగెద నన్నుం బరిణేతం జేయుమని
యానతిచ్చెఁ దదనంతరంబ. 14

క. తలతల మనుచీఁకటితోఁ
దెల తెలవాఱంగ లేచి తెలియఁగ నపుడా
కలచందము నామనమునఁ
గలచందము నొక్కటైనఁ గడువేడుకతోన్. 15

ఉ. ముంగలనిల్చి సర్వజనమోహనదేహనవీనకాంతిమీ
రం గరుణానిరీక్షణపరంబుగ నీగతిఁ బల్కినట్టియా
జంగమసార్వభౌముని భుజంగమభూషణుఁ గా నెఱింగియు
ప్పొంగి తరంగితప్రమదపూరితమానసపంకజుండనై 16

ఉ. నామది నెప్పుడుం బ్రమథనాయకు నిష్టసుఖప్రదాయకున్
సోమశరీరు దానవసమూహశరారుఁ గృతీశుఁ జేయఁగాఁ
బ్రేమజనించు నాదరణవేళలఁ దన్మహనీయమూర్తియే
మామకభాగ్యసంపదనుమాసముదంచితవామభాగుఁడై. 17

తే వచ్చి కృతికన్యకాసముద్వాహమునకు
శుల్కముగ నాయురారోగ్యసుప్రసిద్ధు
లిత్తునని యల్లుఁడగుటకు నిచ్చగించె
నింతకంటెను సౌభాగ్య మెందుఁ గలదె? 18

ఉ. కోమలవర్ణధామయును గోవిదసంస్తవనీయలక్షణ
స్తోమఫలాభిరామయును శుంభదలంకరణప్రసాధన
స్థేమయు నప్రతర్క్యగుణసీమయు నైనమదీయకావ్యక
న్యామణి నిచ్చి మంచుమలయల్లుని నల్లునిఁగా నొనర్చెదన్.

సీ. తలపై వియద్గంగ గలుగునిత్యస్నాత
కైలాసగిరిదుర్గ మేలు నేత

త్రిపురంబు లోకకోలఁ ద్రెళ్ల నేసినవాఁడు
కందర్పుఁ గెల్చినయందకాఁడు
పాపరాఁ బాల్చినపరుఁడు విక్రమరంహుఁ
గరిదైత్యుఁ బొరిగొన్నపురుషసింహుఁ
డంబుజాక్షికి దేహ మర్ధ మిచ్చినదాత
కలితసారుఁ గుమారుఁ గన్నతాత

తే మదవదరిదరిద్రాణదోర్దండలాగ్ర
జాగ్రదసురాగ్రచరనిహింసనవిశాలు
శూలిరాజపరిష్కార్యశూలినామ
ధన్యుఁ డర్హుండు కాఁడె మత్కావ్యమునకు. 20

వ అని యుద్దేశించి 21

షష్ఠ్యంతములు

క. దుస్సాధుప్రథమసుధా
భిస్సారిబలాతిరేకభీదానునకుఀ
నిస్సీమకామదోహిప
యస్సురధేనునకు నాశ్రితాధీనునకున్. 22

క. ధూపాయితగోపాయిత
పాపాయితదనుజసుకృతభాసితదనుజా
టోపున కగజాపున కగ
చాపున కాసక్తభక్తసల్లాపునకున్. 23

క. రంగత్కరుణారసహృ
దయంగమభృంగారునకు లతాంతాయుధమా
తంగారున కాశ్రితగిరి
శృంగారున కపరిమేయశృంగారునకున్. 24

క. కటకాయితఫణికి శిఖా
ఘటశీతలఘృణికి నర్ధకాంతామణికిఁ
గుటిలాఖిలదనుజగజ
స్ఫుటనకళాసృణికి దేవచూడామణికిన్. 25

క. ప్రేయస్సితగల్లునకుఁ
సాయకముఖదళితరాత్రిచరమల్లునకుఁ
గాయజగురుభల్లునకుఁ
మాయాభిల్లునకు మంచుమలయల్లునకున్. 26

క. కాశీపట్టణముఖ్యని
వేశున కవనీశసౌధవేశునకు వియ
త్కేశునకుఁ గంధపురసో
మేశునకుఁ బ్రభానిరస్తహిమకాశునకున్. 27

ప్రథమాశ్వాసము.

వ. సముజ్జ్వలాలంక్రియాభిరామంబుగా నాసమర్పింపంబూనిన
నిరంకుశోపాఖ్యానంబను కృతికన్యాలలామంబున కాజన్మ
కథ యెట్టిదనిన. 28

మ. అసహాయాపరిమేయదుర్జయబలాహంకారదుర్వారవై
రిసహస్రప్రతిఘప్రమారణచణోద్రేకాసివిద్యుత్సము
ల్లసనానంతరజాయమానమహితద్రాఘిష్ఠగర్జాఘనుం
డసమానాకృతి ధర్మశీలుఁడనురా జత్యంతసంతుష్టుఁడై 29

క. కొలువున్న యెడకుఁ దనని
ర్మలతేజము సూర్యుతోడ మార్మలయంగా
పులహుఁ డనుమౌని నిర్గత
కలహుఁడు చనుదెంచె శిష్యగణసంవృతుఁడై. 30

క. చనుదేర నెదురుగాఁ జని
మునిసింహుని నర్ఘ్యపాద్యముల సంతుష్టా
త్మునిఁ జేసి రత్నసింహా
సనమునఁ గూర్చుండ నునిచి సవిధక్షోణిన్ 31

వ. తాను నొక్కసముచితాసనంబునం గూర్చుండి ప్రసంగవశం
బున నిట్లనియె. 32

సీ. ఆఱుశాస్త్రములందు నడిగినతావెల్ల
నిదమిత్థ మని తెల్ప నెవ్వాఁ డోపుఁ

దెలిసి ధర్మాధర్మములు పాలునీరు నే
ర్పఱచిన క్రెవ్వఁ డేర్పఱపనేర్పు
నమరాదికమనీయ మగుతపస్సామ్రాజ్య
పట్టంబు నెవ్వాఁడు కట్టుకొనియె
లోకంబునకు దురాలోకంబు బ్రహ్మావ
లోక మెవ్వఁడు సేయు లోకమందు
తే మీరు దక్కంగ నో త్రిలోకీరహస్య
కర్మమర్మవివేకజంఘాలదృష్టి
ఫాలలోచనవరభక్తిపారవశ్య
దళితకామాదిరిపువర్గకలహాపులహా. 33

క ఒక వేదమొ యొకశాస్త్రమొ
యొకధర్మమొ యొక్కనయమొ యొక వినయంబో
యొకశమమొ యొక్కదమమో
సకలము నీయందకలవు చాతుర్యనిధీ. 34

ఉ ఓమునిసార్వభౌమ! సుజనోత్పలశీతలదామ వాక్ఛణి
స్వామి తలంక నేము మదిసందియ మొక్కటి విన్నవించెదన్
దామరసాక్షుకీర్తనమొ తత్త్వరహస్యమొ యిన్నిరో యితం
డేమితలంచె నిప్పుడని యెన్నకుఁడీ మిముఁ జాల వేఁడెదన్.

క. వ్యసనములలోనఁ బ్రథమ
వ్యసనము సంభోగకాంక్ష యది దోషమలీ
మస మనఁగ విందు నందుం
బ్రసరించినవాఁడు పాపబాహ్యుఁడు కలఁడే? 36

క నా విని మునిశేఖరుఁ డో
భూవల్లభ! వెఱపనేల బుధసంస్తుత్యం

బీవాక్య మేమి యల్పమె
నీవడిగినయంత మోహనిర్ణిద్రుఁడ వే? 37

చ. అడిగిననేమి దోసమె సమస్తధరాతలనాథ! కొందఱల్
నుడువుల నున్న వే మనసులోపలఁ గాని నితాంతప్రసంగముల్
దడవనియంతమాత్రనెవిదారితమోహులుగాయి విచారముల్
విడువుమువాగ్విశేషమునువిశ్రుతవేషముమోక్షహేతువే

క. కావున విచారమేటికి
భూవర! విను సకలదోషములకు నిరంకుం
టావాసమౌనె కడుకరు
ణావేశధురీణచిత్తుఁడైన ధరిత్రిన్ 39

చ. కలరుసుమీ మనోజశరకంపితచిత్తులు [illegible] గలం
పున వచనంబులం గ్రియల భోగ[illegible] గుప్పని
చ్ఛలముగఁ బూని తక్కనవిచారము దూరముగఁ జేసినట్టిమొ
క్కలపుమనుష్యులుం బుధులు [illegible] గన్న వారిలన్.

మ. అది యీజన్మమునందుఁ జేసినవిపాకంబు [illegible]సం
పదకాదోనరపాలపూర్వకృతమౌమహాపాపవిస్ఫూర్తియొం
తదురాచారధురీణుఁడైననఘుసంతాపంబు గాఁ జేసి యు
మ్మదనారాతికృపావిపాక మది సంప్రాప్తించు నాఁడేరికిన్.

వ. దీని కొక్కయితిహాసంబు కలదు చెప్పెద సావధానాంత
రంగుఁడ వై విను మని యిట్లు చెప్పందొడంగె 42

కథాప్రారంభము.

సీ. కమలాకరము లేటఁ గమలాకరము లేక
జలజాతవిస్ఫూర్తి తెలియఁబడక

రాజమండల మాట రాజమండల మాట
కువలయప్రియవృత్తి వివరపడక
మాణిక్యచయ మాట మాణిక్యచయ మాటఁ
గ్రొత్తడాలు సెలంగ గుఱుతుపడక
యమరదీర్ఘిక లోట యమరదీర్ఘిక లోట
ఘనసువర్ణాబ్జత గానఁబడక
తే గోపురము లోట మణిమయగోపురంబు
లోట గురుసమున్నతిమెయిం దేటపడక
ద్వాపరంబున విలసిల్లుద్వాపరంబు
గరిమఁ దనరారు మాణిక్యపురమనంగ 43

శా మాణిక్యక్రియమాణసౌధసుషమామాయాసరిత్తర్తకా
మైణాక్షీసహాభీతిసంభ్రమభరవ్యాలోకమానాభ్రగా
క్షుణ్ణానర్గళహాసభావిదళితస్ఫీతాంధకారక్రియా
మాణూభూతసితాన్యపక్షతతికం బాపట్టణంబల్పమే. 44

సీ వైడూర్యకల్పితద్వారదీప్తులు పుష్య
రాగకవాటజప్రభలఁ బెనుప
మరకతకుడ్యసంపాతదీధితి మహా
నీలవేదీశ్రీకి నెనరుఁ జూపఁ
బద్మరాగోజ్జ్వలప్రాసాదరుచి విద్రు
మస్తంభకాంతుల మమతఁ బ్రోవ
వజ్రకుట్టిమశోభ వరమౌక్తికస్యంద
నచ్ఛాయ కేప్రొద్దు నట్టు సేయ
తే. దీప్రగోపురగోమేధికప్రకాశ
మనుదినంబును దనకుఁ దోడభిలషించు

నిఖిలమణిసంపదలు నందు నెరయుకతన
మణిపురంబండ్రు దానినామము నృపాల. 45

క. గురుతరము తత్పురాంతర
ధరణీసురశాస్త్రకోవిదత్వం బాహా
గురుతరము గాదు నారద
గురుతరముం గాదు వారిఁ గూడి పఠింపన్. 46

సీ. అత్యంతబాల్యంబునందె విశ్వామిత్రు
లాశ్చర్య మొందు శౌర్యంబుఁ జూపి
యుజ్జ్వలకాంతిచే నుగ్రధర్మ మడంచి
మహిజనాశ్రయసత్యమహిమఁ బొంది
యాజగమానితమగు మహావని నెల
ర్పుచు సమున్నతమగు రూపునఁ జెలఁగి
యతులగంభీరత నంభోధి లంఘించి
గరిమ నలంకారకలితు లగుచు
తే. స్వప్రగల్భతఁ బౌలస్త్యజయముఁ గాంచి
కుజనవారణలీలఁ గైకొని యయోధ్య
బలసమగ్రతచేఁ బట్టభద్రులై రి
రామవిభు లౌర యప్పురి రాజసురులు. 47

క. ఇచ్చెద నని సురశైలముఁ
దెచ్చియు శోధించి విలువఁ దీర్పఁగ నడుగన్
బుచ్చుకొనఁ దిరుగ నమ్మఁగ
నచ్చటఁ గలవైశ్యులందు నధముఁడె చాలున్. 48

క. అందరుదానజఘన్యజు
లందఱు దారుణ బలాఢ్యు లగుదురు ధృతిచే

మందరము లయ్యెఁ దెలియన
మందరము ల్వింత గాదె మహిమండలిలోన్ 49

సీ. చెక్కుటద్దములపైఁ జిఱునవ్వు చినుకులు
వాఱ మోవి చలించుపాటఁ బలికి
కనుఱెప్ప లరవంచి కర్ణాంతములు దాఁట
నలుసాల నృత్యంబు దొలుకఁ జూచి
కొదమజక్కవవంటి గుబ్బచంటికెలంకు
గాన రా జిలుఁగుఁజెంగావి గప్పి
కచభారకుచభారకటిభారములచేతఁ
గాయంబు త్రిభంగికముగ నిలిచి
తే. ప్రియనయస్యాభుజాసమర్పితకరాబ్జ
లగుచుఁ దమయిండ్లముంగిళ్ల నప్పుడమున
విటులతో మాటలాడెడువెలవెలందు
లన్యవేశ్యలకుఁ గొలందులా జయింప. 50

ఉ. ఒక్కొకవేళ దేవపతియొద్దకు నారదుఁ డేగుదెంచి యా
జక్కవగబ్బిగుబ్బెతలచక్కఁదనంబును నాట్యవిద్యయున్
మక్కువసేతలున్ విటులమర్మ మెఱుంగుటలుం గణింపఁగా
గ్రక్కన దేవలోకగణిక ల్తలవంతురు సిగ్గుపెంపునన్ 51

ఉ. దండకు నేగుదెంచి బరిదండకు విల్వయొసంగి పుష్పకో
దండనిశాతమార్గణవిదారితభావముఁ జెందలే మయో
దండకు నీకు నోయబల దండము దండము దండమంచు దో
ర్దండములెత్తి మ్రొక్కుదురు ప్రక్కరిఁ గన్గొని పౌరపల్లవుల్.

తే. ప్రకటకటకంబు పాదవిభ్రాజితంబు
నైనయగసంఘు మని చూచి యచలభావ

హైన్యమున నాగసంఘాతమంత్రు సుకవు
లచటిమదకుంజరముల నేమని నుతింతు 53

క. మనసైన నీడుగుజ్జుముఁ
గనుగొనలే రచటిఘోటకములను భువిలో
మన సైన నీడు గాదా
యనఘునిరాఘాటజవసమగ్రత చేతన్. 54

క. ఒకకొన్ని మదికిఁ దోఁచినఁ
బ్రకటించితిఁ గాని యచటిబహుళవస్తుసమృ
ద్ధికత శతపత్రసంభవు
నకు నైన గణింపరాదు నరనాథమణీ 55

క. ఆపురమునందుఁ జేయుం
గాఁపురము సమస్తజనులుఁ గణుతింప బుధ
క్ష్మాపతి మతి రెండవభూ
మాపతి సురశర్మ కర్మసౌష్ఠవగురుఁ డై 56

శా. చాతుర్వైద్యపరాయణుండు బహుశాస్త్రగ్రంథనిష్ణాత వి
ఖ్యాతాచారధురంధరుండు హరిపాదాంభోజసేవాకళా
సాతత్యప్రథితుండు లక్షణవిరాజత్కాన్యసద్గ్రియా
ద్వైతీయీకసరోజసూతి యతఁ డేతన్మాత్రుఁడే భూవరా.

క. పరకాంతాముఖదోషా
కరకాంతిస్పర్శనమునఁ గడు మొగుడుచునా
ధరణీసురునేత్రంబులు
సరసిజము లన్నమాట సహజము గాదే 58

శా. శిష్టత్వంబున వేదశాస్త్రపఠనశ్రీ చేత నాథాలసుం
దృష్టింపంగ నశక్యుఁడైన ధరణీదేవోత్తముఁడా శ్రోత్రని

ద్విష్టాచారధురంధరత్వమున నార్త్విజ్యంబు సల్పంగ న
గ్నిష్టోమాదులు సేసె నాతఁడు భువిన్ గీర్వాణసంతుష్టిగన్.

మ అతిభక్తిం గృహిణీలలామము పదవ్యాసంగచంగాత్మ యై
ప్రతివారంబును భక్ష్యభోజ్యములు సంపాదించి వడ్డింపఁగా
నతిథుల్ భోజన మాచరించి సుఖులై యాశీర్వదింపంగ నా
చతురాస్యాన్వయవార్ధిచంద్రమునకున్ సంతోష మెంతో
యగున్. 60

ఉ. ఎంత కృపావిపాకభర మెంత నిరంతరధైర్య మాదరం
బెంత వివేక మెంత భయ మెంత ససమ్మదభావ మెంత యా
శాంతమనస్కమౌళికి నిశాంతమునం ధరణీసుపర్వుల
శ్రాంతము భోజనోత్సవము సల్పుతఱిన్ గణనాధికంబుగన్

సీ. అభ్యాగతారాధనాపాద్యమానార్ఘ్య
పాద్యపాథఃపూరపంకిలంబు
భోజనానంతరభాజనస్రుతఘృత
స్వచ్ఛమధుద్రవపిచ్ఛిలంబుఁ
బరిశీలితాగమోపన్యాసపరశిష్య
బృందవాక్సందర్భతుందిలంబుఁ
గాంచనవేద్యలంకారచూర్ణాయిత
ప్రకటితకర్పూరసికతిలంబు

తే దేవపూజావసరసముద్దీప్యమాన
చారుమణిరంగవల్లికాశర్కరిలము
మహిప నుతిసేయఁ జెల్లదే యహరహంబు
నాతనిగృహంబు సకలభాగ్యావహంబు. 62

క. అల రెండు వేలజిహ్వలు
గలవానికి నైనఁ దరమె గణుతింపఁగఁద
జ్జలజాసనకులజార్పిత
కలమాన్నసమోద వేదగర్భశ్రేణిన్. 63

క. అది యెంతైనను గలదో
కదనజయాధార తజ్జగన్నుతమహిమా
స్పదచరితుఁడు సుతహీనత
మదిచింతిలు సెంతవారు మానవ సుమ్మీ. 64

తే విప్రుఁ డింటికి వచ్చిన విమలభక్తి
నన్నదానాదు లొసఁగి నెయ్యమునఁ జేరి
యయ్య పుత్రులు మీ కెంద అనుట గాని
యితర మేమియు నడుగఁ డాతఁడితిసురుండు. 65

సీ. నందనుం డాత్మాభినందనుండై ముద్దు
మాటలఁ గరఁగింప మలయువారిఁ
దనయుండు సముదంచితనయుఁడై చదువ నా
గమపురాణాదులు గఱపువారి
సూనుండు వాక్యప్రసూనుఁడై పెద్దలఁ
బూజింపఁ వేడుకఁ బొందువారి
నాత్మజుం డధికరూపాత్మజుండై భార్య
యును దాను మెలఁగంగఁ దనరువారిఁ

తే. జూచి హాకృష్ణ బ్రహ్మాదిసుతులఁగాంచి
నట్టిత్రైలోక్యగురుని దేవాధినాథు
నిన్ను సేవించువారికి నిస్తనూజ
భావమా యంచుఁ జింతించు బ్రాహ్మణుండు. 6(

ఉ ఏమిజపంబుఁ జేసిరొకొ యేమితపం బొనరించిరొక్కొ యే
మేమి సపర్య లార్యతతి కిచ్చిరొకో జగదేకపూజ్యులై
తాముఁ దనూజరత్నములుఁ దామరతంపరలై చెలంగువా
రీమహిఁ దొల్లి యంచు నుతియించు మహీసురుఁ డాత్మ
లోపలన్. 67

ఉ. ఓరమణీమనోభవ సమున్నతదుష్కృతదావపావకా
సారము పుత్త్రుఁడా ప్తవనచైత్త్రుఁడు గల్గమి నంచలేనికా
సారమువోలె నాసరసిజప్రభవాన్వయవార్ధిచంద్రసం
సార మసారమై మిగుల సన్నుతి కెక్కక పోయె దుస్థితిన్.

మ నరలోకంబునఁ గల్గుతీర్థముల మాన్యప్రక్రియం గ్రుంకనీ
నరకక్లేశనివారకంబు లగునానాక్షేత్రముల్ మెట్టనీ
యురరీకారముతోడ యజ్ఞములు వేదోక్తంబుగాఁ జేయనీ
పురుషుం డాత్మజహీనుఁడై సుగతికిం బోనేరఁ డుర్వీశ్వరా.

సీ. సిద్ధాంజనము వేఱె సిద్ధింపవలయునే
పుత్త్రుండు గలిగిన భూవరేణ్య
సురమహీజము వేఱె దొరకంగవలయునే
తనయుండు గల్గిన మనుజనాథ
యమరరత్నము వేఱె సమకూఱవలయునే
తనయుండు గల్గిన ధారుణీశ
దైవధేనువు వేఱె దక్కంగవలయునే
సూనుండు గల్గిన మానవేంద్ర

తే. సుతుఁడు గల్గినఁ బరలోకసుఖముఁ గాంచు
నాత్మజుఁడు గల్గఁ గులమెల్ల నతిశయిల్లుఁ

గొడుకు గల్గిన ఋణశుద్ధిఁ బడయవచ్చుఁ
బరమసుఖకారణము తనూభవుఁడు సువ్వె. 70

క. కొడుకులు లేనిమనుష్యుఁడు
విడిముడి గలఁడైనకంటె విశ్వములోనన్
గొడుకులు గల్గిన మనుజుఁడు
బడుగైనను మేలు కుముదబంధుకులీనా. 71

క కావునఁ దనయావాప్తిక
భావమ్మున నమ్మహానుభావుఁడు ధరణీ
దేవుఁడు సతగతి శ్రీరమా
పావల్లభు దూఱ నతనిస్వప్నమునందున్. 72

ఉ. ఓనియమానుషంగ భవనోన్నతభాగ్యతరంగ దీనర
క్షానిపుణాంతరంగ సుతుఁ గాంచెదు చంచదుపాయశాలి భా
షానతసర్వమౌళి హితసారసహేళి నటంచు నింగిరా
ప్రాణసఖుం డొసంగె ఫలరాజము నద్భుతదివ్యతేజమున్.

వ ఇ ట్లిచ్చిన 74

మత్తకోకిల —

లేచి యంతకు మున్నె మేల్కని లీల నాస్యపదద్వయీ
సేచనాదులు దీర్చి ధౌతపుఁజీరఁ గట్టి రయంబ కా
లోచితం బగు గేహకృత్యము లోలిఁ జేయుసతీమణిన్
జూచి యిట్లను వింటివే యిఁకఁ జోద్యపుంగల యంగనా!

ఉ. ఓకలకంఠకంఠి! జలజాంబకుఁ డాదఁ పూర్ణచిత్తుఁడై
నాకలలోన వచ్చి నళినప్రభవాన్వయ చింత యేటికిన్
నీకొకపుత్రుఁ డార్యమహనీయచరిత్రుఁడు గల్గునంచు ల
క్ష్మీకుచగంధలిప్తమగు చేత ఫలం బొకటిచ్చె నావుడున్.

క. మనపాలిటనున్నాఁడా
వనరుహలోచనుఁడు లోకవంద్యుఁడు లేకుం
డిన వచ్చునె దయ నిట్లి
చ్చునె పక్వం బైనఫలము సుతఫల మనుచున్. 77

ఉ. ఓసరసీరుహాసనకులోదధికల్పమహీజ! భక్తర
క్షాసముదగ్రమానసుఁడు శౌరి దయాగుణహారి మీనిది
ధ్యాసకుఁ జాల మెచ్చి వరదాన మొసంగె నొసంగఁజెల్లదే
దాసులఁ బ్రోచుచింత మురదానవహంతకు నేఁడు వింతయే.

సీ. అన్నచేఁ బరిభూతుఁ డగుదైత్యుఁ గాచిన
శరణాగతత్రాణపరిచయంబు
మకరపీడిత మైనమదదంతిఁ బ్రోచిన
యార్తరక్షాసముద్యమనిరూఢి
తండ్రి నిర్బంధింపఁ దనయు రక్షించిన
భక్తలోకాధీనభావరేఖ
రారాజువలన ధర్మజు నుద్ధరించిన
యాశ్రితపక్షపాతానువృత్తి
తే. మఱచెఁ గాఁబోలు ననుచు నవ్వారె సమస్త
జనులు ననపత్యదురితదుస్సహసమీర
సముదయోద్ధూతచేతోంబుజాతబుధవి
నీతు మిముఁ గావకున్న నోనిర్మలాత్మ! 79

క. అక్కమలాక్షుం డాద్యుఁడు
దక్కఁగఁ బోషకులు గలరె తలపోయంగా
నిక్కల నిక్కల సందియ
మొక్కింతయు లేదు కోర్కె లొనఁగూర్చుఁజుఁడీ. 80

చ. అని యనిరోధబోధమహిమాన్వితమానసగాన యాదళ
ద్వనజదళాక్షి భర్తఁ గలవాక్కులనంబునఁ దేర్చి మించి య
త్యనుపమితాన్నదానవిభవాతిశయంబున విప్రకోటులన్
దనుపుచు నెప్పటట్ల సముదగ్రత నుండగఁ గొన్ని నాళ్లకున్.

క. శరణాయితభరణాయత
కరుణారతుఁడైన దనుజఘస్మరుకృపచేఁ
దరణి భరియించు ప్రాగ్దిశ
కరణిన్ భూసురవనితమణి గర్భముఁ దాల్చెన్. 82

క. నలుపెక్కెం జనుముక్కులు
తెలుపెక్కెన్ జెక్కులారు తీయవహించెన్
బలిసె నునుగౌను శశికళఁ
గెలసెన్ నెమ్మేన గమనఖేలన మొలసెన్. 83

తే. వామలోచన మధ్యంబు లేమిచేతఁ
జాల కృశమై రమామనస్స్వామికరుణ
గలిగి నప్పుడె యభివృద్ధిఁ గనియె నౌర
హరికటాక్షేక్ష దారిద్ర్యహరణదీక్ష 84

తే. పొలఁతులెల్ల మెచ్చ భూమిభృత్సారంబు
సంగ్రహించె విప్రసారసాక్షి
యద్దిరయ్య వింత యాఁడురాజర్కంబు
నిర్వహించె సతు లఖర్వమతులు. 85

మ. హృదయేశ ప్రమదంబుతోఁ గుచయుగీహేరాళనీలత్వసం
పదతో నాననపద్మపాండిమముతోఁ బ్రస్తూయమానాంగర
గదుకూలాదిజుగుప్సతోఁ జడిమతోఁ గార్శ్యంబుతో

ప్రావృడం,బుదకల్హారకగర్భ ముద్ధురధురాపూర్ణత్వముం
జెందఁగన్. 86

క. అమృతపయోధిలలామం
బమృతకరుం గాంచినట్లు హరికృపవలనన్
సుముహూర్తంబున భూసుర
రమణీరత్నంబు పుత్త్రరత్నముఁ గాంచెన్ 87

క వైదికశేఖరునకుఁ బు
త్త్రోదయకాలమ్మునందు నుద్భూతములౌ
మేదురపులకాంకురములు
మోదారంభంబునకును మొలకలవోలెన్. 88

వ. ఇట్లపరిమితసంతోషసంతర్పితాంతఃకరణుండును సంభృత
సమయసమానేయ సముపరతకరణుండును దనయోత్సవ
సమాలోకనోత్సాహసాహచర్యసమాయాత సమీపగ్రామ
సకలగోత్రామరసన్నిధిసంజల్పిత హరిప్రసాదప్రసంగుండును
గలితకర్పూరతాంబూలదానసంతోషిత స్వాంతనీరంధ్ర
పురంధ్రీజన పరంపరానిరాఘాటకోలాహలశ్రీప్రసాదిత
గృహాంగణరంగుండును భూరిదానచంగుండును నై
వెన్నిధానంబుఁ గన్న పేదచందంబున మేఘోదయంబుఁ
గాంచిన మయూరంబుకరణి కోమలవలాహకంబుం గనుం
గొన్న చాతకంబుకైవడి హరిప్రసాదంబు నాలోకించు
యోగీశ్వరునిపోలిక నభినవభానుబింబంబు వీక్షించు కమ
లాకరంబువిధంబునఁ బూర్ణచంద్రుఁ దర్శించు కలశాంబుధి
తెఱంగున సరోవరంబు నిర్వర్ణించు తర్షకునిమాడ్కి ఫలిత
సహకారంబు నిధ్యానించు రాజకీరంబువడువునఁ బ్రియ

నందనసందర్శనానందకందళ తుందిలహృదయారవిందుండై
యావిజ్ఞానస్వచ్ఛందుండు జాతకర్మంబు యథాశాస్త్రంబుగా
నిర్వర్తించి తదనంతరంబ. 89

తే. పదిదినంబులు సూతకప్రాప్తిఁ గడపి
పదునొకండవనాఁ డఘాపహాజలాభి
షేక మొనరించి బాంధవనైకపరివృ
తాత్ముఁడై యుండు నతనితో నవనిసురులు. 90

మ. అశనప్రగ్రహదానధర్మసురశర్మాకర్మసంపన్న పం
చశరాకారుఁడు నీకుమారుఁడు వచస్సంభారదుర్వారుఁడై
విశదానర్గళశేముషీమహిమచే వేదాదివిద్యానిరం
కుశుఁడౌ నన్న నిరంకుశుండె యనియొం డ్రొక్కోణీసురుం
డాఖ్యయున్. 91

క. ఈరీతి నమ్మహీసురుఁ
డారూఢచరిత్రపాత్రుఁ డగుపుత్రునకుం
బేరొసఁగె నాణిముత్తెపుఁ
బేరొసఁగిన కీర్తి బుధులు పేరుకొనంగన్. 92

క. అన్నప్రాశన చౌలము
లున్నతిఁ గావించెఁ జేసె నుపనయనము వి
ద్వన్నుతు లెసఁగఁ దనూజున
కన్నలినాసనకులీనుఁ డాగమసరణిన్. 93

మ. చదివించెం ద్రయివాక్యముల్ గఱపె శాస్త్రంబుల్ పఠిం
పించె సామ్యదవిష్ఠప్రతిభం గవిత్వము రచింపంజేసె గాన
క్రియా, విదురుంగా నొనరించె వైదికకులావిఖ్యాత నాకా

రసం,పదుపేతం గుణధన్యఁ గన్యఁ గరమొప్పం జేసె
నుద్వాహమున్ 94

తే అనిన విని ధర్మశీలుఁ డోమునివరేణ్య
విప్రతనయుండు వేదాదివిద్యలందుఁ
జతురుఁడై మించె నట్టి శైశవమునంద
యద్భుతంబం దెఁ దద్వార్తలానతీవె. 95

శా గంధర్వీకృతశృంగిరాజ సురగంగానద్ధకేశా నుమ
ద్గంధర్వీకయశోవిపాక కరుణాధన్యావలోకా లస
త్కంధిస్థాపిత కాలకూట వినమద్దైత్యారిఘూటప్రమా
దాంధంభావుక సింధురామరరిపుప్రాణోపహారాస్పదా 96

శా కార్ష్ణి బంధురకంఠమన్మథవిధతూదక్షుపీఠా శిఖా
తార్ష్ణవ్యజ్వలదంబకజ్వలనసిధ్యత్పాదసేవా కళా
తార్ష్ణాద్యస్తవగమ్యవాంఛితనితాంతస్వాంతమందారకా
పార్ష్ణిస్థానవిభాసమానమధుహబ్రహ్మాదిబృందారకా. 97

క. కవిత్వముఖకేళివసనం
భవిత్వవచగకుసుమపూజ్యపదయుగదమున
స్పవిత్వహరిణాంకలోచన
భవత్వష్ణాహరణచణ కృపాపరిపూర్ణా. 98

పంచచామరము.—

చరాచరాదరానుషక్త సాధులోకసజ్రపం
జరా జరానిరాసిదేహ సత్యనిత్యవాక్ప్రియం

కరా కరాళరాక్షసాపకారకాహవక్రియా
పరా పరాశరాదిమౌనిభక్తియుక్తతత్పరా 99


గద్య. ఇది శ్రీమత్కాళీవరప్రసాదలబ్ధలబ్ధవర్ణవర్ణనీయకవిత్వ ధౌరేయ పెదలింగనార్య గర్భార్ణవపూర్ణిమాత్రేయ గురువరాచార్యపదారవింద మిళిందాయమాన సకలవిద్వజ్జన విధేయ రుద్రయనామధేయప్రణీతంబైన నిరంకుశోపాఖ్యానం బనుమహాప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము



శ్రీ ర స్తు.

నిరంకుశోపాఖ్యానము

ద్వితీయాశ్వాసము.



శ్రీ పతిసాయక సుమనః
శ్రీపద నిర్ఘాతశమనసింధురవరదై
త్యాపహ హిమవద్భూభృ
ద్భూపాలమహేశ కందపురసోమేశా. 1

తే. అవధరింపుము తత్త్వవిద్యావివేక
దళితకామారిరిపువర్గకలహుఁ డైన
పులహుఁ డిట్లని పల్కె నాభూవరేణ్య
శేఖరునితోడ వచనవైచిత్రి మెఱయ. 2

క. విను భూపాల ధరాసుర
తనయునిమహిమంబు లెన్నఁదరమా విద్యా
వననిధి హరివరలబ్ధుం
డనఘాత్ముఁడు తొల్లి జన్మమందని తెలియున్. 3

సీ. వేదముల్ ద్రుహిణాననోదయం బగునాఁటి
కొదువఁ దీర్చుకొనుటకొఱకు వచ్చె
నన శాస్త్రములు వాని వెనువెంట నంటుచు
సందియంబులు దీర్చుకొందుమంచు

వచ్చునో యనఁగను వానివీఁక నెపురా
ణములును సంశయాంశములు వీడ
వచ్చెనౌరా యన వరగుణప్రౌఢిమ
తావచ్చి ప్రౌఢగాఁ దలఁచె ననఁగఁ

తే. జదువఁ జూడఁగ విన మఱి కొదువునంత
వేదశాస్త్రపురాణాదివిద్యలెల్లఁ
దనరె హరిలబ్ధ మగునట్టిజననమహిమ
వాని కేమిటఁ గొదువెన్న వశమె భూప! 4

క అదిగనుక నన్నివిద్యలు
పదఁపడి చతురత్వమొందెఁ బాల్యమునందే
మొదల హరిమహిమ వానికిఁ
బిదపఁ హరిజన్మబలము పెనఁగొనె నటులన్ 5

చ ఉడుపతిజూటజూటసరదుద్యదభంగతరంగనిస్వనా
జడిమపరాభవిష్ణుతరశబ్దసమగ్రత నాఁలుశాస్త్రముల్
తడయ కుపన్యసింప విబుధప్రకరంబులు వచ్చి సంశయం
బడుగన లేరు ధీకృతికి నష్టములు లేవ ధరాతలంబునన్. 6

క. ఈరీతి నతఁడు విద్యా
పారీణత సంగ్రహించి బాల్యమునందుఁ
జారుతరకీర్తి దిక్కుల
నారూఢిగఁ బర్వఁజేయ నాసమయమునన్. 7

ఉ భూవలయంబునం గలుగుభూసురసంఘము లేగుదెంచి వి
ద్యావిభవంబు చూచి యితఁడంబురుహాసనమూర్తిగాక భూ
దేవకుమారుఁడే యని మదిం దలపోయఁగ నంతలోపలన్
యౌవనమంకురించె వసుధాధిప విప్రకుమారమౌళికిన్ 8

తే. బాల్యసంపూర్ణభావంబు పాయఁబాయఁ
దరుణయౌవనలక్ష్మి నర్తనము సూపె
నధికతరమైన తెరతీసినంతలోనె
చిత్తరముఁ జూపుపాతరకత్తె వోలె 9

సీ. తొలుతఁ దుమ్మెదలతోఁ దులదూఁగు నెఱికురు
లేరీతి నుండుఁ గౌమారవేళ
మునుపు తామరలకు మొనఁజూపు తెలికన్ను
లేవిధంబున నుండు యౌవనమున
మొదలఁ జందురునందుఁ గొఁగువ లెన్నెడునాస్య
పద్మమేగతినుండుఁ బ్రాయమునను
మున్ను బంగారు పెంపు హసించు దేహ మే
వైఖరి నుండు మేల్వయసునందు

తే. నీవె తలఁపోసి చూచుకొమ్మా వివేక
శీలు నే వర్ణనము సేయఁ జాల వాని
మహితసౌందర్యలీలల మన్మథుండు
యక్షరాజాత్మజుండు జయంతుఁడందు 10

ఉ. ఆతరుణావనీసురుఁ డొకప్పుడు వీధికి రా విలాసినీ
వ్రాతకరోరథైర్యకుధరంబులు తుత్తుమురై చనం దయా
ర్ద్రేతరవృత్తి నేయునతఁ డింటికిఁ బోవ నిరస్తచాపుఁడై
చేతులు తీయఁగా మరుఁడు సెజ్జపయిం బడు భూవరోత్తమా.

ఉ. చక్కనివాఁడునై మిగుల సన్నుతికెక్కినయౌవనంబునై
దిక్కులఁ బిక్కటిల్లు జగతీసురతేజమునై తలంప నే
యక్కఱ లేనికాఁపురమునై నధరాసురసూనుఁ డెంచఁగాఁ
జక్కెరవింటివాని నెకసక్కెము లాడఁడె భూసరాగ్రణీ 12

ఉ. ఆరమణీయయౌవన[illegible] [illegible] డికా
చాపముఁ గట్టిపెట్టి [illegible] మంబు ని
స్వానముగాఁ దలంచి [illegible] ప్రియా
శూరత కట్టిపాఱ [illegible] మోనృపా.

క. రాజా యేమని చెప్పుదు[illegible]
నాజగతీసుతుని మొదలుగు [illegible] ధా
త్రీజనులు రోయునప్పటి
యోజన కాశ్చర్య[illegible] 14

చ. ధరణిసురాత్మజుండు [illegible] పద్ధతెన్న నా
దరణముతో [illegible] నంత శే
ఖరమగు పెల్ల సంత[illegible] చ్చి జూడుమా
పురుషులభాగ్య[illegible] మాలునో

సీ. వదులునీర్కావిదోవతులు గట్టుట మాని
వలిపంపుజల్తాదోవతులు [illegible]
దళముగా గోపిచందనము పెట్టుట మాని
తిరుమణి కొనగోర దిద్దఁ [illegible]
గడితంపుమేలుపచ్చడము గప్పుట మాని
దుప్పట్లు సైకోలు గప్పఁ [illegible]
బ్రతివారపంచాంగపఠన సేయుట మాని
కోకశాస్త్రంబు గోరాఁగఁ [illegible]

తే. బ్రహ్మకులవర్యసాహచర్యంబు మాని
చేరి కాముకసంసర్గ సేయఁ [illegible]
సమిధలకు నేడ కేడకేఁ జనుట మాని
తొడఁగె నేప్రొద్దు లంజమందులకుఁ దిరుగ. 15

సీ. అటువంటివాఁడు గాఁ డతఁడంచుఁ బసు లెంచ
నెఱుఁగ రాకుండఁగఁ దిరిగితిరిగి
వినఁగలఁ డీమాట యనుచు సందేహంపుఁ
గడల సంశయముగా నడచినడచి
కాఁబోలు నని విన్న కన్నవా రెన్నె నే
ర్పునఁ గని యానలు వోయి వోయి
తప్ప దాతఁడు విటధర్మంబువాఁ డనఁ
జతురకాముకవృత్తి జరపిజరపి
తే. చలి విడిచినాఁడు నాఁటికిజగ మెఱుంగ
నతఁడు మెలఁగంగఁ దొడఁగె నెవ్వా రయనంగ
శాస్త్రపారీణతాసముజ్జ్వలభుజంగి
తత్త్వ మితనికి ఘంటాపథం బనంగ 17

చ. పరువడి మిత్రసంతతికిఁ బంచశరోపనిషద్రహస్యముల్
నిరతముఁ దెల్పుచుండుఁ గమనీయ స్వరమాధురిన్ సవి
స్తరసురతాగమైకపథచారి యనన్ నిటుఁ డయ్యె మేలుగా
ధరణిసురాత్మజుండు నిజధర్మముఁదప్పఁడొకింతయేనియున్.

ఉ. చూపులు వారకామినులవొక్కపుగుబ్బలపై దువాళపుం
గోపులు సూప రూపమునఁగోయిలమూఁకలఁజెప్పవిల్లుఁబూఁ
దూపులు దాఁచి దేహలతతో విహరించెడుమారుఁడో
యనన్, మాపులు గాఁగ భూసురకుమారుఁడు నిచ్చలు
వచ్చు వీధికిన్. 19

సీ. చల్లడ మామీఁదఁ జలువఁబట్టినదట్టి
దలిమంపుదుప్పటి దానిమీఁద

మొల జముసాలి చాయలపిడియుంగు చేఁ
బడగసూరిగుఁ జిల్లబటిగుప్పు ఁటేరఁ
దనువున మంచిగంధము దాని పైఁ గంద
పొడి యందుమీఁద కస్తూరిపుంజము
వలకారి సిగతాయెత్తులు దాని పైఁ జాజి
విరు లందుపై నొంటిపొర చమాలు
తే. మీఱు ఘనసార తాంబూల సౌరభ ప్ర
వాహావహాగంధవాహా ప్రరోహామోహా
వశవిశాలేక్షణాజనస్వాంతుఁడగుచు
రాత్రులఁ జరించుచుండు నా బ్రాహ్మణుండు
సీ. జాతిన వెండ్రుకల్ సవరించికట్టిన
పసిఁడి వ్రాఁతరుమాలు దుసికిలంగ
నిదురచాలమి మాంద్య మొదసఁ జూ చెడుకన్ను
లరవిరి కెందమ్మివిరులు దాల్ప
వాఁడు జూపిన లేఁత వాతెఱ పలుదాఁకి
జిలుగుబెండలఁ జిమ చిమయనంగ
వలిపెదుప్పటి వల్లెవాటు జాఱి యొయారి
చిటులుగందపుఁబూఁత చెలువమమర
తే. మారశాస్త్రాధికారదుర్వారవార
వారిజాస్యాతిసారస్యవచనరచన
కృతపరీరంభసంభోగకేళిఁ దేలి
వీథి కేతెంచు తేపటి వేళ నతఁడు
ఉ. చూపరవుట్టున ప్రమితశోభితమౌక్తికపద్మరాగముల్
తాపనఁ జేసినట్టిజిగిదంతపుమిద్దియలందు నక్షవి

ద్యాపటిమంబు సూపు వెలయాంధ్రుసుదాసువినోదలీలఁబా
రా పదిదచ్చి యిత్తిగ దుగా యని పన్నిద ముగ్గడించుచున్.

సీ. కొదమచందురువంటినుదుటఁ గస్తురినామ
మొఱపు మించఁగ దిద్దు నొక్కరితకుఁ
జిమ్మచీఁకటి గ్రమ్ము క్రొమ్ముడి గొజ్జంగ
లొనరఁగాఁ దుఱుము వేఱొక్కరితకు
జక్కవకవవంటి చన్నులహారంబు
లొయ్యఁగా దీర్చు నొండొక్కరితకు
మించుఁదీఁగెకు మించుమేనఁ గప్పురగంధఁ
మొప్పఁగా నలఁదు మఱొక్కరితకు

తే. నొకతె చెక్కులపై మకరికలు వ్రాయు
నొక్కతెకు మెల్ల జడ తీలు చిక్కుఁ దీయు
నొక్కపని యెప్పుడును గల్గియుండుఁ గార్య
భరము లేదనఁగూడ దాబ్రాహ్మణునకు. 23

క. వారాహము వారణగిరి
వారాన్నిధి వారణాశి వారణవరదుర్
వారాంగనాజనస్మర
ణారూఢి స్మరువఁ డాతఁ డనఘుఁడువోలెన్. 24

సీ. నిగమశాస్త్రంబులు నేర్పినగురువుఁ గ
న్గొన నెన్నఁడును లేనికోప మెత్తుఁ
దీర్థయాత్రాపరాధీనులఁ గనుఁగొన్న
మది నెన్నఁడును లేనిమంట పుట్టు
వైదికాచారప్రవర్తిష్ణు నీక్షింప
నిల నెన్నఁడును లేనియేవ గలుగు

క మరుఁడేల చంద్రుఁ డేటికి
మరుదంకుర మేమిపనికి మనుజేశ్వర యా
తరుణి కడగంటఁ గాదే
పురుషులధైర్యంబు లేదు పొం ష్మనిపింపన్. 29

చ. అమృతరసంబు లుట్టిపడ నాలతిఁజేసినవీణలోపలన్
దుమదుమగా వచోమహిమ దోఁపఁగ గీతముఁ బాడు
చున్న న,క్కమలదళాయ తేక్షణ నఖంబులఁ గిన్నర మ్రోయఁ
జేసినన్,దమకము పుట్టకుండ జనతాహృదయంబులు తాతఁ
జేసెనే 30

చ. పలుకక యుండె నేని శితపంకజలోచన యాదరంబు పైఁ
జిలుకకయుండె నేని విటశేఖరులన్ గరుణావిదూరుఁడై
యలుగులపాలు సేయు విషమాస్త్రుఁడు త త్తరుణీలలామ లో
నలుగుట కాదు ప్రాణముల కల్గుట దేహవిసర్జనార్థమై 31

క. అది గనుక దివిజవేశ్యల
సదనంబుల నున్న మానిసంతతితలఁపుల్
గుదిగుంపులు చేసి మథిం
పదె యవకాశంబు గలుగ స్వర్గమునందున్ 32

సీ వాలుఁగన్నులచేత వలలఁబెట్టుటె కాక
యభ్యసించిన దొక్కయదటుఁజూపు
ముఖచంద్రరుచులచే ముళ్లుపెట్టుటె కాక
సంతరించిన దొక్కవింతనవ్వు
బటువుగుబ్బలచేత బ్రమలఁ బెట్టుటె కాక
సంఘటించిన దొక్కజాఱుఁబైట

వెలిద్రొక్క సిగ్గుచే వెతలఁ బెట్టుట కాక
యలవరించిన దొక్కుమగసుఁబలుగు

ఆ. గాథయాపనమున గాసిపెట్టుట కాక
నేర్చుకొన్న దొక్క నెఱతనంబు
తరుణివిభ్రమంబుఁ దలపోయ శిక్ష్యమే
ధాత కైన వాని తాత కైన

సీ. సాహిత్యమార్గంబు చేకొఁ జేసినవాఁడు
సంగీతమునఁ బ్రీతి సల్ప నేర్చు
సంగీతవైఖరి సమ్మతింపని వేళ
నింపుగా వీణవాయింప నేర్చు
వీణావిరావంబు వెగటుదోఁచిన యప్డు
సొగటాలవేడుక చూప నేర్చు
సొగటాలపైఁ గోర్కి సుదకు వచ్చినయంత
వింతమాటల గారవింప నేర్చుఁ

తే. జదువఁ బాడంగ నింతంత చతుర గాదు
వీణవాయింప నింతంత జాణ గాదు
జూద మాడంగ నింతంత జూటగాదు
ప్రతిభ పల్కంగ నింతంత ప్రౌఢ గాదు.

చ. తగవరి మాటకారి నయధన్యపదార్థముపట్ల మిక్కిలిన్
దెగువరి కంతుకేళిఁ గడిదేఱినజాణ రసజ్ఞకోటిచేఁ
బొగడతఁగాంచినట్టిగుణభూషణ ముద్దులగుమ్మ దానికిం
దగనిది చేసె నానలువ దారుణనిస్వనఝిల్లి తల్లిగన్.

తే. ఆవధూమణి కాశించి యరుగుదెంచు
విటుల మర్దించుకాంక్ష నవ్వేలఁదిమాత

వరనిధానగ్రహార్థులై వచ్చువారి
దుస్సహాటోపమున మొత్తు దుర్గవోలె. 36

క తుదెనుండి మొదటిదనుకం
గొదవలె పచరించు సాధుగుణ మించుక లే
దది చెలిచిన కాంపురములు
పదిలక్షలు గలవు సొమ్ము పైం గోరిక చేన్.

37

క. లక్షయు నిచ్చిన నది నిర
పేక్షత విహరింప దర్థ మిమ్మనక దయా
దాక్షిణ్యంబులు పూజ్యము
రాక్షసి పుట్టినది విటుల ప్రాణములు గొనన్. 38

క ఆకంబుకంరిం జూచిన
నేకోలందులవారి కైన నించుక మోహో
ద్రేకంబు పుట్టు టరుదా
భీకరవర్తనులసుఖము పెడతలం బట్టున్ 39

ఉ కాంచనభూషణాంబరనికాయము నిచ్చలు నిచ్చియైన మె
ప్పించుకొనంగ లేం డలకుబేరతనూభవుం డైన నెల్లి చె
ల్లించెద నన్నుం బోవిడదు లేఖకులాధిపసూను నైన న
త్యంచితశక్తి నేపగిది వాని జయింతురు కోడెకాండ్రొగిన్.

సీ నిర్నిద్రదారిద్ర్యనిరుపాధియుతపిద్ధ
సంజాతహృచ్ఛల్లి లంజతల్లి
కామితార్థవితీర్ణికర్ణాయమానప
ల్లవలోకవటుఝిల్లి లంజతల్లి
నిజశాసనోల్లంఘనజిఘృక్షు కామిలో
లకురంగచయభిల్లి లంజతల్లి

శాంబరీచంగభుజంగకృత్యవివేక
పుంజభూరుహవల్లి లంజతల్లి
తే. బహువిధోపాయచణపంచభద్రభద్ర
కుంజరమృగాధిపమతల్లి లంజతల్లి
నిఖిలవిటజనారంభముల్ నేలఁ గలపు
నంజ కరుదెంచు పెనుపెల్లి లంజతల్లి. 41

సీ. పిడుగుచందమ్మునఁ బడి మోదు తెరువాటు
కాని కైన నొకింత కరుణ పుట్టు
బహుధనాపేక్షచే బాధించునృపతి కై
నను జనించు నొకింత కనికరంబు
చేరి కన్నడభూమిఁ జెఱవట్టు బాశ్చాత్య
నృపతి కైన నొకింత కృప దలిర్చు
నతిపాతకుల నొంచుయమకింకరుల కైనఁ
గందళించు నొకింత కారుణికత
తే. యసమసాయకసమరకర్మాంతరాయ
కరణపారీణవాక్క్రియాగౌరవమున
నఖిలవిటకోటిధన మెల్ల నపహరించు
లంజతల్లికి దయ లేదు లక్ష్యమైన. 42

సీ. కాలకూటమునందుఁ గలమేలువిస మెల్ల
రాలలోఁ గల్గుకార్కశ్య మెల్లఁ
బైశాచసమితిలోపలివికారం బెల్లఁ
గపికోటిలోనుండుచాంచల్య మెల్ల
సెలయేళ్లలోన వర్తిల్లెడువక్రత లెల్ల
మయశంబరులలోని మాయ లెల్ల

ధార్తరాష్ట్రులలోనఁ దనరుమచ్చర మెల్లఁ
బంచపాతకులలోఁ బాప మెల్లఁ
తే. దీసి విటదోషరాశిచే ద్విగుణిఁ జేసి
యనృతపంకంబులోఁ గల్పి యశుచిభావ
రసముఁ జిల్కించి నిర్మించె బ్రహ్మ కృపణ
తరుణహృద్భల్లి యగులంజతల్లి గాఁగ 43

తే. వేము పండకున్న విషసమావిష్టంబు
పండె నేని మధురఫలయుతంబు
పండ్లు రాలునపుడు పణ్యావృద్ధ విషంబు
వేశ్యమాత విషము వేమువిషము 44

తే. లంజతల్లులరీతి యీలాగు వింటె
తలఁప నది లంజతల్లిమాత్రంబ కాదు
కపటతరవృత్తి ప్రత్యక్షకాలకూట
మాజరభికూఁతుఁ దగిలినాఁ డాఘునుండు 45

సీ. ఒరపాయె జిలువసన్నరుమాలు సొబగంచు
వివరింప నిదె పట్టుఅవిక కనును
జెలువాయెఁ గ్రొత్తసందులవస్త్రమని యెంచి
కొన నిదే పయ్యెంటకోస మనును
జెలువాయె నునుఁజెంపసిగపట్టుబొం దంచుఁ
దలపింప నిదె జడత్రాటి కనును
బాగాయెఁ గుసుమపూఁబసిమిదుప్పటియంచుఁ
గనుఁగొన్న నిదెకొమ్ముకాసె కనును
తే. వజ్రవైడూర్యపరసీలవనజరాగ
వార మిది వాని కెంత తత్సార మంతె

ప్రాణమైన నోసంగు నేపాటి యైన
నడగనిదె పాప మాధవళాయతాక్షి 46

క. ఈరీతి నతఁడు దుర్వ్య
పారంబున సంచరింప బహువత్సరముల్
ధీరమతిఁ జూచి చూచి య
వారితదుగఖాప్రసన్న వదనాంబుజయై. 47

వ. ఒక్కనాఁడు త్రిభువనాశ్చర్యకరసౌందర్య యగునతనిభార్య కరుణాయత్తయగు నత్తముందఱ నిలిచి వాసరారంభ సముజ్జృంభమాణ శతపత్రపత్రజైత్రంబు లగునేత్రంబుల నశ్రువులు గ్రమ్మ కరుణంబుగా నిట్లనియె 48

ఉ. అత్తవు సర్వలక్షణసమగ్రగుణాఢ్యవు సర్పుఁ దిట్టనుక
మొత్తనె కాని నీకొడుకుమూఢత మానుపవేల వాఁడురో
తొత్తులమారి యై గృహముఁ ద్రొక్కక యొక్కక దానిఁ
బూనికన్, గుత్తకు నంచి నుంచుకొని కోకలు రూకలు జోక
నీయఁగన్. 49

ఉ. చిత్తములోనఁ బ్రేమ విలసిల్లఁ దనూభవులన్ సమస్తలో
కోత్తరరత్నభూషణసముజ్జ్వలితాంగులఁ జేసి వారియ
త్యుత్తమధర్మవృత్తిఁ బరితోషముఁ గాంతువుగాక యిట్టిదు
ర్వృత్తిఁ జరింపగాఁ బరిభవింపక చూతురె యీవిధంబునన్.

ఉ. కోరికి దీరఁగాఁ గుడిచి కుంకుమసంకుమదాంకగంధమొ
య్యారముగా నలందుకొని యాకులుఁబోఁకలుఁజాలునట్లుదు
ర్వారతరేచ్ఛఁ బుచ్చుకొని వారలతాంగులయిండ్లకేగఁగా
నూరకచూచుచుండెదవు యోయదలింపక యీరుమామయున్.

సీ. మామగా రైనను కామాంధవర్తనం
బోజ గాదని పల్క నుడుగ కున్నె
వదినె యైనను వారవనితాప్రసంగంబు
లర్హమా యని పల్క నణఁగ కున్నె
బంధువు లైనను బధముఁ దప్పి చరించు
టేనీతి యని పల్క మాన కున్నె
మీ రైన నీదురాచారిపారీణత
వలదురా యని పల్క నదల కున్నె

తే. కటకటా చూఱ విడిచి యీకఱణి ధరణి
సురకులాచారధర్మంబు చూఱపుచ్చు
సుతునిదుశ్చేష్ట లూరక చూచుచున్నఁ
బరువునకు లోటుతో నగుబాటు రాదొ. 52

క మీకితనఁ గాదె యీయవి
వేకం బాయనకు నుద్భవిల్లుట మీయా
త్మీకరణ మింత యుడిగినఁ
జేకొను నే యాతఁ డింత శిష్టేతరతన్. 53

క. మీకెఱుఁగరాదె తనయుని
పైకరుణఁ దలంపదో యపారశ్రీ చేఁ
గైకొనరొ కాక దినముఁ
గోకలు మొదలైన వెన్ని కొంపోఁ డింటన్. 54

తే. అన్నియునుఁ జూచుచుండెద నంతొ యింతొ
యంతచనుమానమునకు రా నింతెకాని
నేనె పట్టెద నన్నచో నౌనె ధనము
డులిచినప్పుడు తెలియు నాసులువులెల్ల. 55

క. నాకేమి దేహసుఖము పు
రాకృతమే కాక నేఁడు రాఁబోనే యీ
లోకమున నేనె యపదా
మాకోడలు గాదొ పాపగుమంచము గాదో. 56

క. ఆలోఁగని చేతోధృతి
చేలింపక మిమ్ముఁ గూడి చెప్పితి నదియుఁగా
జాలింపక కైశికజిత
రోలంబకదంబ యేనపంథతఁ గానన్ 57

తే. ఇంతనాఁడు కరగ్రహాంతురాలిఁ
జేసి తోడ్కొని వచ్చితి చెప్పినట్ల
చేయుచుంటిని గోత్రంబు మీాయనుజ్ఞ
నలుపు నా కేయెడల నైనఁ దెలుపఁగలరె. 58

క. ఒకతెవలె నాడి యూడిం
చుకొనుట నేయుపగు పాటుగు చూచెనొకో యు
ప్పకుఁజప్పకుగా ననుఁ జూ
చుక నడువఁగ వలెఁ గులీనశుకసల్లాపల్. 59

క. నను నేనె పొగడికొనఁగాఁ
జన దింతియ కాని మగఁడు సంసారనివ
ర్తనఁ జేసి యిట్లు తిరిగిన
మనమునఁ గోపింప కెట్టిమగనా లుండున్. 60

వ. అని యనేకప్రకారంబుల విలపించి. 61

క. కలకంఠకంఠి మదిలో
పలిదుఃఖం బాపలేక బాష్పజలంబుల్

జలజలజల ప్రవహింపఁగ
వలవల నత్తదెస నమ్రవక్త్రాంబుజ యై 62

వ జనమనోరంజనఖంజన పరాంజనమిళద్బాష్పధారా ప్రకల్పి
తానల్పసారంగమదపత్త్రభంగహృదయంగమకపోలంబుగా
నేడ్చుచున్న నవ్వధూరత్నంబుం గాంచి సముచితచేలాంచ
లంబునఁ గన్నీరు దుడిచి సముదాత్తకృపాయత్తచిత్తయైన
యత్త యిట్లనియె 63

క. ఓయమ్మ యేల యేడ్చెద
వో యుజ్జ్వలబాష్పధార లుట్టిపడఁగ శో
కాయత్తచిత్తనీరజ
నై యెఱుఁగుదు నీమనోవ్యథాగతి తల్లీ. 64

తే ఏమి సేయుదు మదిలోన నెన్నఁడైన
మఱచియుండెడుదానవా మగువ వాని
కర్మకౌశల మెల్లు కాఁగలదొ కాని
యాణిముత్యము మసిబొగ్గు నయ్యె నేఁడు. 65

క. ఓనాతి వారకాంతా
ధీరగుణాతురుని మగుడఁ ద్రిప్ప నవశ్యం
బైనం గానిమ్ము సమ
స్తానునయాలాపసరణి నాతని దేర్తున్. 66

వ. అని యూఱడించి పలుకుచున్నంత. 67

ఉ. సంగతి నిష్ఠ నేతపము సల్పఁగ నెన్నటి కబ్బెనో నుతిం
చంగలదేవతాపదవి సాధునమస్కరణీయభావమున్ [దివా
భంగురమైనయాతపము వాయఁద్రయీమయుఁడయ్యయో
సంగమజాతపాతకము చాలక వారుణి కేగె భూవరా. 68

మ. అపుడంభోజహితుండు [illegible] పుంజీకృతం
డపయాత వేదుక నెక్కె జాలు [illegible] సాంధ్యరాగం
బు హెచ్చ,మపుడెల [illegible] జాటుగా
నంధకా,రపుసిలా [illegible] గ్రోపికల్.

చ భిదురదిశాయశోద [illegible] చో
నుదరములో జగంబుల [illegible] మించిచే
వదలిన జాతి బొంగిల [illegible] పాలన్
ముదయముజెం [illegible] లెవన్నె

తే. జారచోర ప్ర [illegible]
మండలస్ఫూర్తి [illegible]
గానరా దయ్యెఁ బ్ర [illegible]
రాజధర్మంబు తప్ప [illegible] 71

సీ. గగనసిద్ధుఁడు భస్మ [illegible]
రింప వెల్వఁ [illegible]
రాజు విభా [illegible]
కిలఁ జిమ్మిన [illegible]
యామినీవణిగంబు [illegible]
జల్లిన [illegible]
కమనీయసితప [illegible]
త్వగ్జాతక [illegible]

తే. గాసె నమృతాంశ నాశసకాశ [illegible]
కాశలోకేశ వెల్లిత కేశ పాశ
కాశ దేశ బిలేశయాధీశ సుప్ర
కాశసంకాశ కౌముది యామినులను. 72

వ. ఆసమయంబున 73

సీ. తుదిగోళ్ల నున్నఁగా దువ్వి కీలించిన
సిగ జాజివిరులు వాసిగ ధరించి
కమనీయనాసపైఁ గస్తూరినామంబు
దీరుగాఁ గొనగోర గీఱి దిద్ది
చలువ దీర్చినసన్నవలి పదోవతిమీఁద
నపరంజిమొలత్రాడు హొప్పుణుపఱచి
జంగాళముగ మేన జాళువాబంగారు
వ్రాఁతచందురుకావి వలువ గప్పి
తే. కలితకర్పూరకాశ్మీరగంధసార
ఘుమఘుమామోదవిభవంబు గుబ్బతిలఁగ
గొడుగు పావాలు దొడిగి మక్కువఁ జరించు
విప్రతనయుండు వెలయాంధ్రవీథులందు 74

మ. ఒకలీలావతిఁ గౌఁగిలించి యపురా యోరీ యటన్నన్ గికా
గికగా నవ్వును హాఱ మేడఁది లతాంగీ యంచు వక్షోజపా
లికపై వ్రాయునఖాంక మొక్కఁ డెకుఁగేళిన్ జాలికంబుప్పమా
లికఁజుట్టంజనుఁగానకుండనొకప్రాలేయాంశుబింబాస్యకున్

మ. శుకవాణీ యొకయేకతంబనుచుఁ దచ్ఛోత్రంబులోఁ బంచసా
యకమంత్రంబు సముచ్చరింప నిటు తాల్మించున్ సముద్దీపిత
భ్రుకుటీకంబుగ ఔమ్ముపట్టితొలఁగం ద్రోయంగ నాయంగనల్
సకులున్ నవ్వరి మోసపోయితని హాసవ్యాస మేపారఁగన్

క. ఈరీతి దుర్నివారవి
హారంబున నర్ధరాత్రమగుదాఁకఁ బ్రమో

దారూషిఁ దిరిగి నిజవే
శ్యారత్నముకడకు నడుగన [illegible] 77

ఉ. రాజముఖీపయోధర [illegible] గంధ [illegible]
భ్రాజితమైన దేహముఁ బ్ర [illegible] వన వి [illegible] ంచల
భ్రాజితశాటిఁ గప్పుకొని [illegible] నేల మోపుచున్
భోజన మాచరించుటకు [illegible] చ్చ నింతికిన్.

వ. అప్పుడు 79

క. తడవాయె నేమి సేగుం [illegible]
నెడవాయనిసఖులతో [illegible]
కొడు కాకలిఁగొనె నంచు
మిడుకుద యోపేత మాత [illegible] 80

తే. చేరఁ జనుదెంచి పరమలజ్జితుఁడు [illegible]
నమ్రవదనాబ్జుఁడై యున్న నందనునను
నన్నపానాదు లొసఁగి [illegible]
యున్న నితపీఠమందుఁ గూర్చుండఁ జేసి. 81

క. సుతు వైదికధర్మసము
న్వితుఁ జేయంగోరి చేరి నిపుణతఁ బల్కెన్
శతధృతిసతిగతి నతియుత
మతి యయినతదీయజనని మనుజాధిశా. 82

సీ. వృద్ధానుసారంబు విడిచి కొంచెపుఁగాని
నీతులు గైకొంటివే తనూజ
గ్రామణ్యవిభవంబు గాదంచు జూదంపుఁ
గాసుల కాశించితే సుతుండ

విప్రధర్మంబెల్ల వీటిబుచ్చి విరాళి
　　　　షోకలఁ బోనేర్చితే కుమార
కులము గోదావరిఁ గలపి వేశ్యాసంగ
　　　　మాసచే గావించితే సుపుత్ర
తే. వేదశాస్త్రప్రసంగంబు వీడుకొల్పి
పడుచుఁగూఁతలుగూయఁ బాల్పడితె తనయ
యింట నెన్నఁడు లేని యీహీనవిద్య
యెన్నఁ డభ్యాసమాయెరా కన్నతండ్రి. 83

శా. లేరా భోగపరాయణుల్ జగతిలో లీలావినోదంబుగాఁ
బోరా వేశ్యలయిండ్లకున్ విపథసంభోగార్థులై గుట్టుతో
రారా వైదికధర్మమార్గపథిక ప్రావీణముం జూపరా
యేరా తండ్రి పరిత్యజింతురెటులా యీరీతి సత్కార్యముల్.

క. కొదలం బొందనిబహుసం
పదలన్ నీతోడివారు బ్రతుకఁగ నయ్యో
మదనాతురుండవై తివి
చదివినదోషంబొ కాక జన్మఫలంబో. 85

క. నందను నిన్నుఁ గనుంగొను
నందనుకను నెదురు సూచు నకట సముద్రం
బిందునకుఁ బోలె జనకుం
డిందునకా నీమహాత్వ మేమన నేర్తున్ 86

చ. కొడుకులు సర్వవిద్యల నకుంఠితులై సభలందు శాస్త్రముల్
దడయ కుపన్యసించి వసుధాతలనాథుల చేత గుణ్యముల్
గొడుగులు గాంచి సత్యగుణకోవిదులై విహరింప సంపదన్
బొడవగునట్టిగేహిను లె పుణ్యశరీరులుగా కుమారకా. 87

క. ధారిణి నేమియు నెఱుఁగని
వారల కొకరీతిగా 'నవశ్యం పితురా
జ్ఞా' మని నీవె చదివి కు
మారా! జనకానుచరణ మఱవం దగునే 88

క. చక్కనిది కాదొ మది మెం
పెక్కినయది కాదొ కులసమీహిత కాదో
యక్కట యిన్ని గుణంబులఁ
జొక్కట మగుసతిని విడువఁ జూతురె తండ్రీ! 89

క. రతి గద యాకృతి మతి భా
రతి గద హైమవతి గద నిరంతరసముసం
భృతి పతియందు రతి నరుం
ధతి గద యిన్నియుఁ గలవు తాపసతిలకా. 90

వ అని పలికి నిజవచనరచనాంగీకారహృదయుండగుసునుం బోత్ర
నవ్యావాంగనాఖ్యానపరాధీనమానసుం [illegible] ప్రత్యుత్థానం
బీక యున్నకుమారుఁ సున్నతాకారు వేమారును గారవిం
చుచు సముచితకాంచనచిత్రితాంచలంబు లగు చేలంబులు
గట్టుకొన నిచ్చి యమందరగంధబంధుర సౌగంధికధురంధర
చికురబంధురుం జేసి గంధంబు పూసి వధూగృహంబునకుం
దోడ్కొని పోయి యిట్లనియె. 91

క. ఇది మొదలు వారకాంతా
సదనవ్యాపారచింతఁ జాలించి సన
మ్మదగతి సంసారస్థితి
వదలక చరియింపవయ్య వైదికమణి వై. 92

తే అనుచు జనయిత్రి నీతివాక్యప్రసన్న
హృదయుఁ జేసితి సుతునంచు నరిగె నతఁడు
ప్రొద్దు వోయిన దని తలారులకు వెలిచి
యొకవిధంబున నారాత్రియుండఁ దలఁచె 93

వ అంత. 94

మ. జలకం బాడి మణుంగు గట్టి వంభూషాసంఘముల్ దాల్చి
చెం,గలువల్ కొప్పునఁ గీలుకొల్పి రతికాంతుం జేర
నేతెంచెఁ ద,త్కులకాంతామణి వారసాంగసమ్ముఖీదుర్వార
మారావహో,త్కలితాఘూర్ణితమానసుం డయి కడుం జూ
పించు ప్రాణేశ్వరున్. 95

క చనుదెంచి యతనిమోమునఁ
గనికరపు మొకకొంత యయినఁ గానక యప్పు డ
వ్వనజాతనయన సాధ్వస
మును సిగ్గును మానుషంబు ముప్పిరిగొనఁగన్. 96

మ అలివేణీమణి సిగ్గుచేత నతవక్త్రాంభోజ యై రెండుచే
తుల బాగా లొసఁగంగఁ బోయినఁ గృపాదూరీకృతుండై
ఘన,జ్వలనజ్వాలకరాళమైనయొకనిశ్వాసంబుఁ గావించి య
వ్వలిమోమయ్యె రుచింతురే కులసతుల్ వారాంగనా
భోక్తకున్. 97

సీ. లేదువో గృహిణిపై మోదంబు లోకాప
వాదంబునకు నైన వణఁకవలదె
కాదువో సంసారకాంక్ష మేనికి దాని
వినయసంభృతి కైన వెఱవవలదె

యీఁడువో దయ్య మాయిభకుంభకుచపొందు
జననియానతి కైన జడియవలదె
రాఁడువో మనసు వాంఛధూవిలగ్నకైనఁ
కులకాంత యని యైనఁ గొంకవలదె
తే. కాయణికభావమాత్రవిదూరదుర్ని
వారహృదయాబ్జుఁకై యూపయోఁపహాత్మ
వీడె మీఁయుంగఁ బోయిన విరసముద్ర
నవలిమోఁమయ్యె నతని నేమనఁగవచ్చు? 98

క. తమకంబులేక కాకు
ణ్యముఁ జూపక తఁడు కులాంగనాపరవీతో
విముఖత్వ మిట్లు చూపిన
గుమగుమమని శోకవహ్ని గుబ్బతిలంగన్. 99

మ. అకటా యింతకుఁ దెచ్చెనే యనుచు నత్యాపన్నయై జాలవ
ల్లికలో వీడియ ముంచి పంచశరకేళీవాంఛ చాలించి చం
పకగంధిక్ దనలోన మెచ్చుకొనుచుం బచ్చాసనుం దిట్టుచుక్
వికలం బైనమనంబుతో నిదురఁ జెందెం దత్సమీపస్థలిన్.

మ తలకుం దల్లడమందుఁ బాల్కి పదలుం దాపించుఁ గోపించునీ
తులు వల్లించిన తల్లిమీఁద విధికిం దుఃఖ్యాయు లెవ్వారనుక్
దలయూఁచుం దనబుద్ధిహీనతకు నాథాత్రిసురుం డప్పు డా
వెలయాలిక్ వలయాలిమత్కరయుగక్ వీక్షింపఁగా లేమికిన్.

క. వాఁ డానాలుగుగడియలు
నేఁ డాదిగఁ గడపి సూర్యుఁ డేకఁ దూర్పునకుక్
రాఁడో యని తలఁపోయఁగ
మూఁడవజా మయ్యె నంత మోద మెలర్పస. 102

శా. పాయంజొచ్చె విలాసినీసురతసౌభాగ్యంబుచేఁ దారకల్
మేయంజొచ్చెఁ జకోరపంక్తులు గడుం బ్రేమన్ శరచ్చంద్రి
కల్ దూయంజొచ్చె మరుండు లేఁజిగురుగుత్తుల్ జంక
నింకింపుచున్, గూయంజొచ్చెఁ దృతీయయామకృకవాకుల్
కొక్కొరోకోధ్వనిన్ 103

చ. వనరుహబాంధవుండు పగవాఁడరుదేఁగలఁడింకఁ బోదమా
వనమున కన్నపాధువనవాక్యము లొక్కచకోరమూర్తితో
విని తమిదీఱ వెక్కసము వెన్నెలముద్ద భుజింపఁ బోయి గొం
తునఁ బడవేసికొన్నహిమతోయ మొసంగిరి నెయ్యు
లయ్యెడన్. 104

ఉ అప్పుడు విప్రసూనుఁడు రయంబునఁ బానుపు డిగ్గి వేడ్కతోఁ
జెప్పకు మింక నొక్కదరిఁ జేరెదనంచుఁ దలంచువేళ లా
గొప్పఁగ ధౌతచేలము సమున్నతలీల ముసుంగువెట్టి నీ
ర్గప్పిననిప్పుచందమున రాజనిభానన నిద్రవోవఁగన్. 105

శా. ఔరా దైవము దెచ్చిపెట్టిననుచున్ సామోదచిత్తాబ్జుఁడై
చేరంబోయి ముసుంగుఁదీసి కడువైచిత్ర్యంబు మీఱన్ దురా
చారాగ్రేసరుఁ డాధరాసురుఁడు కాంతున్ నల్లవూ సాదిగా
నారామామణిసొమ్ము నాఁచుకొని వేశ్యావాటి కేగెన్నృపా

శా. నీడాంతంబులనుండి పక్షులు మొదల్ నిక్కించి నల్దిక్కులున్
జూడన్ దుమ్మెదగాణ పాడఁ దెలిమించుంగూడ నక్షత్రణల్
మేడన్ నిద్దురమంపుపీడఁగమనుల్ మీనాంకుతోఁగూడఁ గ్రీ
డాలంబమ్ములు వీడనాడఁ దమితోడం దెల్లవారెన్నృపా.

క. తమి తీఱె రమణరమణుల
తమి తీఱెన్ సాంధ్యరాగధారాళరుచుల్

గమిగూడె రథాంగవిహం
గమి గూడెం బ్రాణనాథు గాఢప్రేమన్ 108

సీ. ఒటువుగా నాశాశబౌద్ధచూడామణి
పెట్టిన కుంకుమబొట్టనంగ
సమయవర్తిక సురేశ్వరదిశావిపణిలం
బిత మైనలత్తుకపిల్ల యనఁగ
నఖిలజగత్ప్రాణహారిణి కాంక్షఁ బుట్టు
కెంగేలఁ బట్టిన కేడె మనఁగ
బహువిహంగమకులాస్యదవిష్కృతస్తుతి
ప్రథమపద్యాఖ్యా గ్రహణ మనంగ
తే వాసవాశాధరాధరవ్యాసమాని
నల్లభుఁడు 'న వై సం శ్రీశవాత్స్యం' బ
టంచు నెత్తిన హస్తారుణాబ్జమనఁగ
భానుఁ డుదయించె దేదీప్యమానుఁ డగుచు. 109

వ. ఇట్లు సూర్యోదయం బగుట్యు నంతకు తసుయు ల్ల యున్నామ మాత్ర బ్రాహ్మణకలాపకోలాహలాపదార్థ స్నానసమాప సమయసమాలోకితాశేషభూషావిశేష పరిష్కృత ప్రతీక మై పొమ్ముపోవుటకు నొకింత చింత లేక యతని వివేకహీనతకు దుఃఖింపుచుండె నిట నతండును బ్రకటితపటఘటకహా టకసంఘాటసముచ్చాటననిరాఘాటం బైన వేశ్యవాటంబు చేరి యందుఁ బ్రకల్పితమోహం బగుచంపకగంధి గేహంబు చొరంబడి పోవుసమయంబున 110

ఉ నిద్దుర మేలుకాంచి రమణీయతఁ బూన్ని సుధామరందరం
బెద్దజికంబు దెచ్చుతన మెచ్చులమోము నిషేచనక్రియం

దద్దయుఁ గారవించి ప్రమదంబున నద్దముఁ జూచి నామముం
దిద్దుచు నున్న యున్న నితదీప్రసుచం గని చేరఁబోవఁగన్.

మత్తకోకిల —

మత్తకోకిలవాద విప్రకుమారిమన్మథుతోడ వే
షోత్తరంబుగ నిట్లు పల్కె సముజ్జ్వలస్థితి నోరి నీ
చిత్తజాశుగపాళిపాలుగఁ జేసి యన్యవిలాసినిన్
దత్తరంబుగఁ బోయి కూడితి దానికేమని పల్కఁగన్. 112

క ఆమాట వివిధమాయా
స్తోమపుఁ బలుమాట గాఁగఁ జూడక వాఁడా
యామదవ్యయప్రాప్తన
కోమలి కెఱఁగించెఁ బూస గ్రుచ్చినరీతిన్. 113

వ అదియు విశ్వసించినదియుంబోలెఁ దదీయవచనంబు నాక
ర్ణించి నిరంతరసౌఖ్యాంబుధి నతనిం దేల్చుచుఁ జిత్తంబుఁ
దుల్పుచుఁ గొన్ని దినంబులు గడపి సంతట 114

సీ దేవాములకు మ్రొక్కఁ దీఱ దాయె నటంచుఁ
జెల్లింపుమను దానితల్లి కొంత
యేరి కెద్దులు దూగ మే మింక నిడు మంచుఁ
దమకించి దానిసోదరుఁడు కొంత
యంగడి నేమేమొ యమ్ముచున్నా రంచు
గాండ్రలై దానిచెల్లెండ్రు కొంత
యన్నరో శాదాయె చన్నెచీర యటంచు
వావిఁ దెల్పుచు దానివదినె కొంత

తే యక్కతోడు సుమీ వాకు ముక్కరైనఁ
జేసి తెప్పించు మని దానిదాసి కొంత

మెల్లమెల్లనఁ జేతిసొమ్మెల్ల నిట్లు
గుల్లగుట్టంగఁ దిని తల్లడిల్లఁ జేయ. 115

సీ. అత్తవారిచ్చినయపరంజిఘుంటీలు
సంశయింపక వేగఁ జదుపఁ బెట్టె
దండ్రి చేయించినదర్భాంగుళీయకం
బావృత్తి గాఁగఁ దా నమ్ముకొనియె
మేనమామ ప్రియంబుతో నొసంగిన పైఁడి
మొలత్రాడుఁ బ్రాఁతయప్పులకుఁ గట్టె
జనని చేయించినజాళువాతాయెతుల్
వడ్డిలెక్కకుఁ జిందువందుఁ జేసెఁ
తే. దులసిపోఁగులు మొదలుగాఁ గలుఁగు నట్టి
చిక్కుబాకీలు పిదప నిశ్శేష పఱచెఁ
బ్రతిదినము దానిసంసారబాధ యెల్ల
నెత్తుకెత్తుగ నడపె దుర్వృత్తి నతఁడు 116

క. ఈతీరున వారపయో
జాతముఖిక్ దుర్నివారసంభోగకళం
జాతురి రాత్రిందివములుఁ
బాతరలాడించి గర్భవతి నొనరించెన్. 117

మ. ఒకనాఁ డాధరణీసురవ్యుఁడు తదీయోనగ్రగేహాగ్రవే
దికపై నొక్కఁడు పట్టితెచ్చినగతిక్ దీనత్వ మేపార న
వ్యకపోలంబున హస్తపద్మ మిడి నమ్రాస్యాంబుజుం డై కకా
పిక లైనట్టి మనంబుతోఁ గృపణతాభీతిక్ విచారింపఁగన్.

సీ. కీలుగుజ్జుపుఁగాళ్లపోలికి హతశేష
దంతద్వయంబు నగ్నము సలుపఁ

గల్ల బాసలచేతఁ దెల్ల వాఱినచేతు
లతివిపాకసితాబ్జ మనుకరింపఁ
గుసుమాస్త్ర తమఁటంపుఁగొడుపులో యన వ్రేలుఁ
జన్నులు నాభిపార్శ్వమునఁ దనర
గుమిడికంబులరీతిఁ గొనలు వంగినబొమల్
పరచాటు కన్నులపై నటింప
తే. రుంబవిడియంబు పలుఁతుంపురులు చలింప
నింటిబిడ్డలపైఁ బెట్టి కంటసంబు
లాడుచును వచ్చె విటసమూహావిలంఘ్య
మానసానావచోర్ఝిల్లి దానితల్లి. 119

వ. అయ్యవసరంబున 120

తే అధికతరరోషభీషణవ్యాఘ్రిఁ జూచి
బెగడి నలుదిక్కులకుఁ బోవుమృగమువోలి
సందడింపుచు వచ్చునాజరతిఁ జూచి
ధారుణీదేవతనయుండు తల్లడిల్లి. 121

క. వచ్చెఁ గద విటులపాలిఁటి
చిచ్చుఱపిడు గింక నేమి సేయుదు ననుచుఁ
జిచ్చఁగడి యంతలో ధృతి
దెచ్చుక రక్షకుఁడు నాకు దేవుఁడె యనుచున్ 122

సీ. అల్లంతటనె రాఁగ నావలి కంతలో
దాఁటలే నైతి నెచ్చోటి కైన
మునుమున్న తెలిసి యీయాముదివరాటమునకై
కొంచురా లేనైతిఁ గోకవాక

మోసపోయితి దీనిముంతవాటునకైనఁ
జేకూర్పలేనైతి రూకపట్ర
దాసీజనులకైనఁ దగఁజెప్పి యూరలేఁ
డనిపించలేనైతి హాణువుదప్పి
తే. తొలుత నే బొంకినట్టిబొంకులు సహస్ర
సంఖ్య లవియెల్లఁ దలఁచి రోసమున నేఁడు
వచ్చుచున్నవి మాటలవశము గాక
ఘూళిదర్శన మే మైన పొసఁగదయ్యె 123

వ అని యనేకప్రకారంబుల వితర్కించి 124

మ ధరణీనాథ దరిద్రతాపిశునవస్త్రస్ఫూర్తి నాభారతీ
వరవంశోత్తమసూతి చింతిలఁగ నవ్వారాంగనామాతదు
ష్కరపాండిత్యముఁ జూచి దీనదశకుం బాఁబోలుసీయయ్యె జే
షమేశా యనిపింపఁగా వలదె విప్రస్వామి నం[illegible]న్.

వ. చిరంతనస్నేహ మొక్కింత తలఁచి యాజగజంత యిట్లనియె.

క. ఒకపండువ పబ్బంబున
నొకయూరట మైనవేళ నొక్కొకతఱి వే
డుకతనము గాక యిటువలె
సకలము వర్జించి నడువఁ జనునా యోయీ. 127

సీ కడుఁబిన్నప్రాయ మప్పుడ తాళిఁ గట్టిన
కులమునిల్లా లెంత కుందవలయుఁ
బుట్టిని ల్లని పెట్టుపోఁత లాసించిన
యక్కసెల్లెం డ్రెంత యడలవలయుఁ
దనయుండు మాకు ముప్పున కందు నని యున్న
తలిదండ్రు లెంత చింతిలఁగవలయు

నందఱిండ్లకు నాసయై యుండు నితఁడని
నిక్కుబందుగు లెంత పొక్కవలయు
తే చల్లఁగాఁ జేతికా సెల్ల డుల్లి లొల్లె
కాఁడ వై యుఁక నైన నీకాఁపురంబు
బ్రదుకుపని విచారింప కీపనికిఁ జొరఁగఁ
బడినవానికి నెక్కడి భారబుద్ధి 128

సీ గుఱి తప్పిపోవు ముందఱివిచారము లేదు
సావడి కుడుగు మచ్చరము పుట్టు
నగరివారు హసింతు రగ డౌను బిన్నపె
ద్దలకుఁ జుల్కన తలితండ్రులోర్వ
రింటికి నేగి యాఁ నెవరు మెచ్చరు లేని
గర్వంబుదోట్టుఁ జేకాను డుల్లు
నొడ లోడుగాఁ బొచ్చు నొుసవులపాలగు
సందులఁ దూఱు విశ్వాసమెడలుఁ
తే. జన్నపనిగారు లంజర్క మన్న వినుము
ప్రజలు మీఁ రొక టైన మాపయికి వచ్చుఁ
బదుచఁడవు నీవు మాబిడ్డ పసరు మొగ్గ
మ్రొక్కెదము రాకు నీ విఁక మొదలు చేసి. 129

క అనరాదుగాక నీ వొక
మనుజుఁడ వా దుర్విదగ్ధమార్గమె మార్గం
బని విప్రమార్గ ముద్యా
పన సేతురె నిన్నువంటిబ్రాహ్మణకులజుల్. 130

తే. జపతపంబులు గావు శాస్త్రములు గావు
వేదములు గావు సత్క్రియావిధులు గావు

వైదికపుబాప లేడ భూసురకుమార
యోగ్యసౌభాగ్య లగువారయు ంతు లేడ. 131

క పాప మని నిన్ను నీతిక
లాపండితవాక్యసరణి లాలించితిఁ గా
కోపిన్న వాఁడ విటదు
ర్వ్యాపార మడంప లంజవారికిఁ బనియే 132

తే అనుచు నయభాషణము లాడి యాపసిక్ని
మంచిమాటల నరుగఁ దీమాల్గుఁబోతు
కఠినతర వాక్యములచేతఁ గాని చక్క
గాదు లొట్టిపిటకూల రోఁకండ్లఁగాని. 133

వ. అని విచారించి యి ట్లనియె 134

క. మాకేమి నీవు పోయిన
పోకలఁ బోకుండఁ జేయఁ బొందుఃలసె నా
తేక చనుదేకు రూకలు
కోకలు నిష్ఫలము లైన గొడవలు తగునే 135

తే. చదువుకొన్నాఁడ వటుమీఁద సరసముద్ర
కొంత యామీఁద భూసురకులవరుండ
వయ్యె యో నీవెఱుంగవే యర్థమీక
యూరకే పిల్చునే లంజవారిపడుచు 136

క. ఇచ్చకపుమాట లాడుచు
వచ్చెదు మూణ్ణాళ్ళనుండి వదలవు నేఁడుఁ
బచ్చపయికంబు గుట్టము
వచ్చినదాఁకనె యటన్న సామెత వినవే. 137

తే. మూఁట లెకపయు నేటికి నేఁటి రాత్రి
చీఁప పుత్తెంచె సుడిగాలవారిచేత
నూరియేలికయింజూసుమూరుఁ డల్ల
పెద్దచౌకట్లుపోవులపిల్లవాఁడు. 138

వ. అని యిత్తెఱంగునఁ గన రెత్తి విటులవాలిటిమిత్తి మర్మంబు లెత్తి పలుకుచు నత్తెఱం దత్తరంబునఁ గృపాయత్తచిత్తసైె తత్తరిలుచిత్తరిసూఁతుం గని బత్తివడక యోసీ మొగమోఁచి త్తైషె నట్టజిత్తులు నేయు రిత్తముడికొండ్ర పూజుత్తనిపించక విత్తహాని చేసితి వని బెత్తంబు తీసికొని మొత్తఁ బోయిన. 139

క. ఈపాటి కదల కున్నఁ
గోపంబున నన్నుఁ గూడఁ గొట్టుచు దీనిఁ
బాపి యడువంగలనే 'యా
శాపరమం డుగ్ఖ' మనుచుఁ జయ్యన నరిగెన్. 140

క. అనిన విని వదనకమలం
బున లేనగ వంకురింప భూనాయకుఁ డో
మునినాథ విప్రుఁ డెచటికిఁ
జనియెం దుద నేమి నేసె సకలముఁ జెపుమా. 141

ఆశ్వాసాంతము.

మ. బహుళాపుత్రనిశాకళత్ర మునిశంపావిగ్రహాభోగసం
గ్రహవాంఛా గురుకామినీరతికళాప్రారభ్యమాణాఘదు
ర్వహతానిర్మదనార్థదుస్సహతపఃప్రాబల్యసాఫల్యకృ
న్మహనీయైందవసత్కళాభరణరమ్యస్కంధసోమేశ్వరా. 142

చ. హతసుమబాణ బాణదనుజావసథాంగణవాస వాసవా
ర్చితపదపద్మ పద్మభవశీర్షవిఘాతనిదాన దానవ
క్షితికృతిదక్ష దక్షముఖసంహృతికర్త ధురీణ రీణధా
ష్కృతపరితాప తాపస సమృద్ధికళాసమానమానసా 143

ఉత్సాహవృత్తము.—


దండశూకభూష దోహదాహకా జగత్త్రయిం
కందసంశ్రితాచలేంద్ర కంధరా సురేంద్రసూ
స్పందితారిసంస్తుతత్సుగర్వసర్వతాగ్ని
క్రందుకూరిపట్టణప్రకాండమండనోదయా 144

గద్య ఇది శ్రీకాళీవరప్రసాదలబ్ధప్రసిద్ధసుకవిత్వధౌరేయ
పెదలింగనార్యగర్భాబ్ధిపాత్రేయ సుబ్బరాయాచార్యపదార
విందమిళిందాయమానసకలవిద్వజ్జనధేయ సుబ్రయనామ
ధేయప్రణీతంబైన నిరంకుశోపాఖ్యానంబను మహాప్రబం
ధమ్మునందు ద్వితీయాశ్వాసము.

శ్రీ ర స్తు

నిరంకుశోపాఖ్యానము

తృతీయాశ్వాసము



శ్రీతన్వీధవసాయక
పీతనయాపేక్షదక్షవినిహాతిపునరు
ద్భూతివిధాయక కటకీ
భూతభుజంగేశ కందపురసోమేశా. 1

తే. అవధరింపుము తత్త్వవిద్యావివేక
దళితకామాదిరిపువర్గకలహుండైన
పులహుండిట్లని పలికె నాభూవరేణ్య
శేఖరునితోడ వాక్యవైచిత్రి మెఱయ 2

ఉ. వింటివె ధారుణీరమణ విప్రకుమారకుఁ డప్రబుద్ధి నా
కంటకురాలు వల్కినవికారపుమాటల దుఃఖితాత్ముఁడై
యింటికిసైతముం జనక యీశ్వరసంఘటనం బె తోడుగా
వెంట సహాయసంపదలు వేడక పోయె నరణ్యభూమికిన్. 3

క. పోవుచు నెదుట ధరిత్రీ
దేవతనూజుండు గాంచె దిగ్దంతిజిగీ
షావిశ్రుతమత్తేభఘ
టావార్యవిహారగహన మగుగహనంబున్. 4

సీ. కరివరకాకోలూకకావిలోకనసాధ్వ
సాకీర్ణకోకిలాకోకిలంబు
కాద్రవేయమయూరికానముత్కటకంఠ
ఘోషార్తమూషికామూషకంబు
కంటకికంఠీరవీకాకవ్యాఘ్రస్వర
వ్యాకులసూకరీసూకరంబు
కరివైరిభేరుండికాకరోరాక్రంద
కాతరకాసరీకాసరంబు
తే. ఘనఘనాశోకవకుళలతాకురుంటలతిక
కీచకకంటకకుటజకింశుకనికాయ
కాకతుండసుమనోజంబుక్రముకతిలక
కాంచనకదంబకలితమగు కాననంబు 5

వ. నిరంకుశతరంబుగాఁ జొరంబడిపోవుచున్ సర్వలోకనిరా
లోకశోకసమైకకాకాతిరేకరేఖాభిఖ్యాతకాంతారప్రాంతరంబు
సునిజభుజాదండకోదండపాండిత్యనవప్రాప్యనిష్ప్రాకృత
హోత్రపలలపచనపర్యస్తస్ఫులింగసందోహానవహ్యమాన
నానామహిషపురీషకరీషోల్లసితభసితస్తోమగృహాంగణంబు
ను బ్రకటపటువిటపిఘాటపుటలపేటికాగ్ర ఘూకఘూంకార
ప్రతిధ్వానసంధాన చంగరంగమంటపంబును విశీర్ణద్వార
దారుతురంగకళేబరచర్మగృహాగోష్ఠగా గృహమేధికల్పితా
నల్పసౌభాగ్యసూచకశకునాతిథ్యనిరంతరాళంబును సమం
దానందచలదుందుభిచుచుందరీబృందసందీపితాగ్నిఘటీ నిర్భర
గర్భగృహంబును నగు సౌధకూటంబుగుడి గాంచి సముచిత
యానంబున గొబ్బునఁ జేరంబోయి గుబ్బటిలు గబ్బిలపు రెట్ట

గబ్బు దను నుబ్బనీక తదనంతరంబునం గూర్చుండి పథశ్రమ
సమాపనావసరంబున. 6

క. జననాథ ధారుణీశ్వర
తనయుఁడు తనయెదుట విమలతరకాంతులకుఁ
గని యగులింగముఁ గని యి
ట్లని పలికెఁ బ్రైనఘటన కనుకూలముగన్. 7

మ. జగదాశ్చర్యకరప్రభావ మగునీ [illegible]జ్ఞవిఖ్యాతి యే
నుఁగు దివ్యప్రవెలింగకాయగతి [illegible] లోన లోకై
బయల్, సొగసై యుండెడిదో [illegible]స్థత [illegible]మో చూడంగ
నాతో [illegible]తఁ, సొగటాలాడెవ [illegible] [illegible]ంద కుసుమస్తోత్రవ్యా
జూటాంతికా 8

సీ. గిరిసార్వ[illegible]ముహూఁతుమున్ని [illegible]ంబు
నంపు మేల[illegible] లా[illegible] [illegible]
కైలాసశృంగశృంగా [illegible]
నల్లన నడయా[illegible]నట్లు [illegible]
వెలిగిబ్బ నాకాశవీథిఁ బొడెంబుగా
నవలీల నెక్కుడునట్లు [illegible]
తొలివేలుపులమూఁకఁ దురములఁ [illegible]
[illegible]ండి తొండనమాడునట్లు గాఁ[illegible]

తే. మానితద్యోతవిద్యోతమానకీర్తి
మన్నరాగ్రణి నైనట్టినన్నుఁ గూడి
జూదమాడుట సింధురాసురవిజేత
యారవెక్కసితన మన్న నం[illegible] 9

లయగ్రాహి.—

ఓచరమభాగ్యభృతఖేచరదురోదరక
ళాచతురశేఖరుఁడ వై చెలఁత రేచ్ఛఁగ
బ్రాఁచిఁగల ప్రోఁడల నవాచిఁ గలజాణలఁ బ్ర
తీచిఁగల తజ్జ్ఞుల నుదీచిఁ గల ప్రాజ్ఞ
సూచకుల నన్వహముఁ జూచితిఁ గదా జగమునన్
బాచికలు మట్టుచునఁ జూదపుమహాత్మ్యా
నీచరణమానవలయాచలపరీతనిఖి
లాచల మెఱుంగ మిముఁ జూపుకొను నింకన్. 10

తే. వట్టిమాటలు గా వెంతవారి నైన
గెలుచు నట్టి నా పాలఁ గ [illegible]
నవనిసుతనూభవుఁడు [illegible] పలుకును
ముడియ గట్టినపాగ [illegible] 11

సీ. వేళంబుగా నభోపీఠ [illegible]
గిబ్బతేజీనా కృత్తివాస
రింగులువారఁ దీర్చిన వెలుగుఁగుల
తలపాగ కా దేవతావరేణ్య
బిరుదురా కాసులఁ బరిమార్చు పుణ్యాంక
పట్టిసకా మనోభవవిరోధి
వలకారిచిన్ని వెన్నెలకాయము [illegible]
జాబిల్లి కా శైలజామనోజ్ఞ

తే. పసిమిపసిడిండిగలువకాష్టాలనేత్ర
వెండి నిండారుకొండకావిశ్వభర్త

లోకసామ్రాజ్యమహిమకా లోకవంద్య
యొప్పు పన్నిద మిందులో నొకటికైన 12

క. ఏలా పలవనిసడి నీ
చేలాయుధవాహనములు చేకొన మూర్కా
వాలాయము గావించెద
ఫాలంబక లంజలంజ పన్నిదమునకున్ 13

వ. అని పలికి యమ్మహాదేవునివలనఁ బ్రతివచనంబు గానక
యిట్లనియె 14

క. పూనిన నోటమి తప్పదు
దీనికి మా టిడకు యున్నదియె నయ మనుచున్
మౌనము దాల్చిన గుట్టునఁ
బోనీఁడు నిరంకుశుండు భుజగవిభూషా. 15

క. తగ దింతపి సర్వజ్ఞత
దిగనాడుము లేక నన్ను దీకొను దీనన్
"జగబిరుదు ముండమొత్తియుఁ"
దగవే నీ వెఱుఁగవే సుధాకిరణధరా. 16

తే. ఎన్నివిధముల మా టాడకున్నయట్టి
గట్టిపూనికి నీయందుఁ గలిగె నేని
దానికొకయుక్తి మునుమున్నె తలఁచినాఁడ
మిసుగవచ్చునె విటశిఖాకుసుమమెదుట. 17

క నీయొత్తు నేనె యాడెద
నీమొడలం బొంకులేక నీవిద్యకుఁ బ్రా
లేయాద్రిసుతాజీవిత
నాయక నెత్తంబు కారణం బెఱుఁగుదువా. 18

క. అని పాళి శైలకన్యా
స్తనపాళీనామకేళితామరసరసా
యనలోలుపాళియెదుటం
బొనరించె విరించివంశభూషణ మధిపా 19

మ ధృతి పెం పొందఁగ సారెసారె పయిసారెం జూచుచు
న్నారె వో,వ్రతతిం బోవుచు జోడుగట్టుతఱి రివ్వు ల్మీఱ
జోడించుచుఁ, జత బారా పడి దచ్చి యత్తిగ దిగాచా
వంచ తీయంచ బొం,కిటనాన ర్తకి యంచు నాడె నుభయాంగీ
కార మేపారఁగన్. 20

క. ఈరీతి నక్షవిద్యా
పారీణత మెఱయ నుభయపక్షజయాపే
క్షారూఢచిత్తుఁ డైధీ
గౌరవ మెసఁగంగ నాడఁగా దైవగతిన్. 21

క తనయాట గెలువ లక్ష్మీ
తనయాటవిదహానుఁ జూచి ధరణీసురుఁ డి
ట్లను మానవతీరత్నము
ననుమానము లేక యొసఁగుమా నిపుణతమా 22

క. మును లంజలంజ పన్నిద
మని యాడితిఁ గాని యిట్టి దట్టిది యని యా
డినవాఁడఁ గాను గద నా
మనసు సుమీ వారయువతి మన్మథమథనా. 23

సీ. అలకాధిపతిసూనుఁ డమరవేశ్యలలోన
మే లెంచి పొందు నేలోలనయనఁ

బ్రధనరంగములోనఁ బ్రాణంబు లుంకువ
గా నిచ్చి పోదు రేకలికితోడఁ
గ్రతుతంత్రముల దేవగణముల సంతోష
పఱచి కాంక్షింతు రేపద్మనయనఁ
గరినంపుతపములు గట్టిపెట్టి మునీంద్ర
కోటి యాసింతు రేకువలయాక్షిఁ
తే. త్రిభువనాశ్చర్యసౌందర్యరేఖచంచ
లాలతాంగుల కేయింతి మేలుబంతి
యాదు బాపపరీరంభ యంకియుగ్మ
రామణీయకజితరంభ రంభఁ జెప్పు. 24

క. విన్నావా వినవా నీత్రిస
మున్నతు లడిగించుకొనఁగ నొప్పనివి ధరన్
బన్నిదమును మఱియేదో
యన్నారుచుమీ మదావళాసురభేదీ 25

తరల.—

తగునె పన్నిద మీక యీగతిఁ దప్పుమానము దాల్పఁగాఁ
దగవు నీకును నాకుఁ బెద్దలదండఁ బెట్టెదఁ జండి నై
గగనకేశ యటంచుఁ జందురుకావినేలు గళంబునన్
బొగడదండ యొసర్చె వావిటభూసురాగ్రణి దిట్టయై 26

తే తాము గనిపించ కుండి గంధర్వయక్ష
భుజగకిన్నరముఖ్యులు పొగడ దండఁ
బొగడదండయుఁబోలె నప్పొగడదండ
కాలకంధరుమెడ కలంకార మయ్యె. 27

వ ఇవ్విధంబున నవ్విప్రకుమారుండు బుష్పకోదండజయ
విరాజితుం బరాజితుం జేసి యిట్లనియె. 28

సీ తగ వంటిమా నీకుఁ దగ వెక్కుడిని భక్తి
పారేణునిల్లాలిఁ బట్టినావు
తెగు వంటిమా నీకుఁ దెగు వెక్కుడిని వెండి
కొండ యుండఁగ భిక్ష గోరినావు
గుఱు తంటిమా నీకు గుఱు తెక్కుడిని భక్తి
నంబికిఁ గుంటెన నడచినావు
విసు వంటిమా నీకు విసు వెక్కుడిని పాండు
నృపకుమారునకుఁ గ్రిందుపడినావు
తే దొరతనం బంటిమా నీకు దొరతనంబు
గలదె బాణునివాకిలిఁ గాచినావు
నిన్ను సర్వజ్ఞుఁ డని కొల్చునిజ్జగంబు
నెన్ను టంతియకాక నీ వేమి సేతు 29

తే నీమహాధన్యవృత్తికి నీకు నాద్య
భాగ్యసంపన్నగుణధుర్య ధైర్య మెక్కు
చట్టుకూఁతుర గలుగ నీజాము వేగఁ
గాని లేకున్న మఱి చెప్పఁగలదె నిన్ను 30

క. నీకూబజం కెలకు ను
ద్వేగపడం గుసుమశరుఁడె విటసింహుఁడు వే
వేగఁ గమలాక్షిఁ దెచ్చెద
వో గరువతనంబు వాసి పో నెంచెదవో. 31

క బరిదప్పి తప్పు చేతలఁ
బొరలక యిపు డోడిపట్టిపాలఁతుకఁ దే నీ

యఱచేతఁ బండ్లు వచ్చినఁ
గఱతువుగా కితఁడు కార్ముకప్రతిపక్షా. 32

వ అని యనిమేషభూరుహకుసుమసమదామలలామవాసనా
ఖని యగుపార్వతీధవునికంఠమునం దగిలించినట్టికాం
చనమణిరుచ్యమాననిజశాటి చెఱంగులు గూడఁ బట్టినీ
పని యన నెంత వేగిరము పన్నిద మిమ్మని తీయ నయ్యెడన్.

ఉ. సత్యవచోవిశేషపరిపక్షుఁడు గావున నోడియుండియో
యత్యధికుండు దేవుఁడని యంజనిదౌష్ట్యము చూచి మెచ్చి
యో, భృత్యుఁడు వీఁడు మాఘ్యమునఁ బేశలుఁ డంచు
ననుగ్రహించియో, మృత్యుపదాపహంత యురరీకృత
భూసురధూర్తమార్గుఁడై. 34

సీ. నిబ్బరంబున వచ్చి నిలిచినయూఁకున
వెలిగిబ్బ యిరుగెలంకులకు దాఁట
గమనవేగంబున భ్రమసి కేయూరంపు
దండకోరకములు వక్త్రములు తెఱువ
నెగసి చిప్పనఁ గ్రుంకుగగనవాహినివ్రేక
మున జటాజూటంబు వెనుక కొరగ
జాఱి హస్తసరోజసన్నిరుద్ధాంతమై
బెళబెళఁ బసిఁడిపలువ మెఱయఁ

తే బతనభయసముల్లింగకపర్వతేంద్ర
కన్యకాబాహువల్లరి గాఢ వెట్ట
నప్రదీపతాశ్రితకల్పనగము వేగ
సంభ్రమత వచ్చి హరుఁడు సాక్షాత్కరించె 35

సీ. ఎంతదూరము వోవు నీశ్వరుం డని శౌరి
 విహగేంద్రుఁ బోడెంబు వెడల విడువ
నచ్యుతుం డెచటికో యరుగుచున్నాఁ డని
 బమ్మ తెక్కలితేజిఁ బరువుదోల
నజుఁ డంత వెడలిపోయెఁ జుమియంచు సురేంద్రు
 డైరావతంబుఁ గాలాడిపఱచ
నింద్రుఁ డూరకి పోవు నెచటికో యని వహ్ని
 పొట్టేటివారువంబును గదల్ప
తే. వాఁడె శుచి యంచు యమదైత్యవరుణులాత్మ
వాహనంబులు జోడింప వారిఁ గూడఁ
బవనపౌలస్త్యపశుపతుల్ జవనరూఢిఁ
బరఁగుతమసాహిణముల నిబ్బరము చూప 36

వ. చేర వచ్చి రప్పుడు 37

క. గజగజ వడఁకుచు భూసురుఁ
డజగవధరుఁ జూచి సాధ్వసావేశమున
న్భజనంబు మఱచి యుండిన
రజనీకరమౌళి సాదరముగాఁ బలికెన్. 38

ఉ. ఓడకు మోయి భూసురకులోత్తమ నెత్తమునందు నీకు నే
నోడితి నీవు గెల్చితి సమున్నతనన్నతిరోషవృత్తి నీ
వాడినయంతపట్టు సహజార్థము యర్థమహాభిలాషివై
యోడినపన్నిదం బిడక యుండినఁ జండినకాఁ దలంపరే. 39

క. అరిపురము లభ్రచరములు
గిరికార్ముకకలనఁ గలన గెలిచినసన్నుతీ

ధర నాటపాట గెలిచిన
నిరుపమసాహసికమణివి నీకుం జడుపే. 40

క. అని భయము దీర్పఁ దీర్ప మ
దనహంతకు నంతకుం బదంబునఁ బ్రహరిం
చినయధ్వరోపరంతకు
మునుకొని దండప్రణామములు చేసి తగన్ 41

తే పూలనేసినవాని నిర్మూలపఱచి
ఱాలనేసినవాని కేరాళమైన
లీలఁ గరుణించితివి దయాశీల నీకుఁ
జాల నపరాధి నంచు నాకేల వెఱప. 42

ఉ ఓపరమాత్మ సన్నుతగుణోన్నత యున్నతలంపు లేల ల
క్ష్మీపతిసేవ్యమాన మగుమీఁజగదద్భుతమూర్తిఁ గంటి నా
పాపము లోప మయ్యెఁగదుఁ బాత్రచరిత్రుఁడ నైతినింక నీ
శ్రీపదపంకజాతములు చేపవే కృప వేగ నావుడున్ 43

శా. ఓహో నిల్వు పయోరుహాసనములో త్తంసంబ సత్యాహత
వ్యాహారంబులు పల్కి సాగితివి బా గాయెం జుమీనీవరా
రోహారత్నము నీవు గైకొనక కోర్కుల్మీఱఁగా ముక్తికాం
తాహేరాళసుఖంబు గోరెదవు జూదం బాడితే దీనికిన్ 44.

ఉ ఆడితి మున్ను బొంక నను యక్షవిచక్షణవృత్తి నేల బొం
కాడెద వాడ కాడకు నలానసవంశపయోధిచంద్ర నే
నోడినయంతె కాక మఱి యున్నపదార్థము లీయ నేర్తునో
పాడియె నీకు వేఁడ సరిపన్నిదగాండ్రు హసింప నియ్యెడన్.

వ అని యనేకప్రకారంబుల నాతనితో మేలమాడి యిట్లనియె.

ఉ. భూసురవంశపావన యపూర్వతరంబునుగాదు ముక్తికాం

తాసుఖ మేల కోరెదవు దానికి సందియ మింక మానుమా
దాసుఁడ వీవు నాదివిజతామరసాక్షి గ్రహించి మానసో
ల్లాసమునొందిమమ్ములఁదలంచుచునుండఁగఁగొన్నినాళ్లకున్.

క. అని పలికిన విని భూసురు
తనయుఁడు సాష్టాంగ మెరఁగి తగ నిట్లనియె
న్నినుఁ గనినయంత ముక్తికి
ననుమానమె తెలియఁ జాల నైతిం జడతన్. 48

మ. అపరాధంబులు పెక్కు చేసితి మహాహంకారకామక్రియా
విపులాంభోనిధిఁ గ్రుంకుపెట్టి జడతావేశంబున న్మిమ్ము ది
వ్యపథోద్వృత్తినిఁ గొల్వ నైతిని మనోవాక్కాయకర్మం
బులం,జపలాత్ము న్ననుఁ బ్రోవ మీదయయె కా సాధూత్క
టాపేక్షణన్. 49

మ. నిలుపం జాలను నీశివాఖ్య మదిలో నిక్కంబుగా నీకథల్
బలుకం జాలను వాక్కులన్ వెలయ నీపాదాబ్జసంసేవనల్
గెలువంజాలను దేహకర్మములు దుష్కృత్యాత్ముఁడన్ నామన
శ్చలనంబు ల్దొలఁగించి ప్రోవవె శివా సద్భక్తసంరక్షణా.

ఉ. దేవ మహానుభావ జగతీధరకార్ముక దుఃఖవాపహా
మావపరోప భక్తజనమానససారసలోకబాంధవా
గోవరవాహ దుర్వినయకుంఠితకాననదావపావకా [ఘ]రున్.
ప్రోవఁగదయ్య మృత్యుహర మూర్ఖుని నన్నొకకాశ్యపీసు

సీ. ప్రణవనృత్యభిరామ రామాసహితవామ
వామాహిరాడ్ధామ సామకామ
రజనీచరకిరీట రసజాసనకిరోట
గగనగంగాజూట నిగమఘోట

యచరచరాధార యచలాధరాగార
సీరధితూణీర నిగమసార
దురితార్తివాతూల కరధృతాసమశూల
నాగాజినదుకూల నయవిశాల
తే. దళితభవసైన్య యాదిమధ్యాంతశూన్య
హితజనశరణ్య సర్వలోకైకమాన్య
నిరుపమాగణ్య విస్ఫుటానేకపుణ్య
సత్కృపాసన్య దీనరక్షావదాన్య 52

క. జయజయ శర్వ సదాశివ
జయజయ రతిరాజవిజయ జయజయ మృత్యుం
జయజయ మాం జయపాలా
జయశీలా సకలభక్తజనతాలోలా. 53

వ. అని యనేకప్రకారంబుల నుతించుచుం గరతలకమలాంజలీబంధ ప్రసిద్ధసిద్ధాంతానంద దేదీప్యమానమానసుం డైయున్న యవ్విప్రకుమారుం బల్మారు గారవించి దయార్ద్రదృష్టిం బొంగి (?) పదంపడి యమరలోకసాంద్రతరంగిణీంద్రచంద్రుం డగునింద్రు నిస్తంద్రతనాలోకించి విరించిప్రముఖాంచితపదపంకజుం డగుశంకరుం డి ట్లనియె. 54

క. వినుము సురేశ్వర భూసుర
తనయున కిపు డేను మెచ్చి తగ నిచ్చితి రం
భను దానికి సెల విమ్మా
వనజాసనకులవరేణ్యవర్ధను నెనయన్. 55

తే. అనిన విని పాకశాసనుం డామహేశుం

జేరి దండప్రణామము ల్సేసి పిదప
నూరుజితరంభకరినటుష్టోజకుంభ
హాసితకరికుంభ యగురంభ కనియెఁ గాంచి. 56

క. ఓనాతి యీమహీసుర
సూనునకు నభీష్టకాముసురతక్రీడా
నూనసుఖ మొసఁగి పిమ్మన
నానలినాక్షియును మంచి పని మ్రొక్కి తగన్ 57

వ. అట నుండె మహేశ్వరుండును నిఖిలామరసమేతంబుగా నంతర్ధానంబు సేసె నమ్మహీసురసూనుండును నాడివిషన్నారిరత్నంబు నవలోకించి చేరం జనుదెంచి విస్ఫుటప్రౌఢాలింగనం బొనరించి పునఃపునఃకృతపరిరంభణంబు న్వోలయు వెలయుచుండి రయ్యిరువురు. 58

సీ. చంపకమాలూరమందారకేయూర
 కుందమాకందాశోకకింశుకాక
కేతకీవకుళకంకేళినారంగనీప
 తాలహింతాలజాతీలవంగ
ఘనసారకదళికాక్రముకామలకనింబ
 జంబీరబదరీరసాలసాల
ప్రముఖపుష్పితలసత్ఫలితపల్లవిత వి
 స్తారభూమీరుహాతతుల వెలయు

తే. నట్టితత్కాననమునందు నన్యసీర
రపము లుప్పొంగ నిందిందిరములు మొలఁగఁ
గోకిలలు గూయ మృగములమూఁక డాయ
మరుఁడు సుమశరమున నిడుపురను నేయ. 59

క. ఉపవనమునఁ బోలె విహా
రపరాయణు లగుచును దిరిగి రియమతి నతిర
త్యుపగతి సమరతి మతిమతి
నిపుణతఁ బెనఁగొనిరి చెలఁగు నేర్పులకోలఁదిన్. 60

వ. ఇట్లు గణ్యపుణ్యలావణ్యాతర కరకంకణ ఝణఝణత్కార
నినాదంబు లెసఁగం గౌఁగిలించుచు నిబ్బరిక నుబ్బి గొబ్బున
గుబ్బచిల్లు గబ్బిగుబ్బలనురంబునం బొరయ నుఱుముచుఁ
గంధగాఢపరిరంభణంబుల మొగంబు మొగంబునం జేర్చుచుఁ
దిరస్కృతకిసలయ బింబాధర సరసమృదులసన్మాధురీ ధురీణా
మృతంబు లోలుక మదనకదనదాహంబు దీర్చుచుఁ దదధర
సుధారసంబు గ్రోలుచు రదనక్షతంబులు గావించుచు నంత
కంతకు నెక్కుడై నిశాంత దురంతలతాంతమార్గణ గణా
గణితాగ్నికీల లుద్ధతి వోలయింప హుమ్మని బిట్టొదవుతమ
కమ్మునఁ గ్రమ్ముకొను బిగిచన్నిట్టలదట్టంబున దిట్టంబుగ బెట్టి
నయిఁ బిక్కటిలు మణిఖచిత మహారజతకంచుకం బవియ
నుట్టిపడునిట్టూర్పు లుల్లసిల్ల బయఃపారావారాంతరచలన్మం
ధరధరంబు తెఱం గెఱింగించుమురువునఁ బెనంగుచుఁ గుచ
మండలనఖక్షతార్ధచంద్రోదయంబు లుప్పొంగ మందస్మిత
చంద్రికలు వెలుంగ స్వేదకణతారకామండలంబు వెలయ
నేత్రకువలయంబులు ప్రకాశింపఁ జిగురాకుశయ్యం బవ్వళించి
యించుక నిదురించి మేలుకాంచి హస్తాయణోదయకిసలయం
బులఁ గలితాలకాంధకారంబులు దొలంగ న్నవరింప రసతోష
ణంబుల ముఖకమలంబులు వికసింపఁ గంచుకోత్తరీయోదయ
రాగంబులు చక్కఁగాఁ గుచకోకంబులు డాఁగ స్వేదకణనఖ

క్షుతతారకాబ్జంబులు గ్రుంక మానసానందామృతాననని షే
చనానంతరనిటలతటపూర్వదిగ్ధృతకుంకుమ వర్తులతిలకాబ్జ
బాంధవోదయానంతరంబున 61

ఆసుదతి మునమెలర్ప మ
హీసురసుతుఁ గౌగిలించి హితమతిఁ బలికెన్
ఏసతి పుణ్యవతియొ నీ
తో సురతముఁ నిరత మెనఁగుఁ దొంటిఫలమునన్ 62

ఈతీరున సురతనయుల
చేతను దనియంగ నెఱుఁగఁ జెప్పెడి దేమీ
రాతిరి పగలై పగలే
రాతిరియై వెలయుచుండె రతిపరవశతన్. 63

మనసిజకేళికి భూసుర
తనయా నీసాటి రారు దలఁపఁగ నేలా
యనరాదు గాని దాసులు
వినుమా నలకూబరాదివిజయవిశాలుల్. 64

అని దివిజకాంత భూసుర
తనయునిఁ గీర్తించుచుండెఁ దా మోహితయై
విను సుగుణ నీవు గావున
ననుఁబొగడితి వనుచు ననియె నాభూసురుఁడున్. 65

అపు డాద్విజుఁడును దివిష
చ్చపలాయతనయనఁ గూడి చనుదేఱఁగ నా
విపులారణ్యము చెంగట
నుపమాశూన్యమగుపురము నొక్కఁడు గాంచెన్. 66

క. కాంచి తత్పట్టణంబు చేరం జనుదెంచి. 67

క. అచ్చట సుఖులై వారు వి
యచ్చరరాడ్భోగ మెనయ నతుల ప్రౌఢిన్
బచ్చవిలుకాని కేళుల
నిచ్చ మెయిం జరుపుచుండి రిరువురు వేడ్కన్ 68

ఆశ్వాసాంతము

చ ఘనఘన నవ్యనవ్య సితకంధరకంధర దానదాన వే
ధనధన తప్తతప్తకృతతారకతారక ధామధామ వా
రణరణరంగరంగదరిరాజితరాజిత దారుదారుకా
వనవన ధీనధీనవృష వాహనవాహన సోమశేఖరా. 69

మాలిని —

గగనపురజిగీషా కాలకూటాన్నతోషా
నిగమచరసువేషా నేకపుణ్యప్రభాషా
యగణితఫణిభూషా హార్యచాపామనీషా
విగతసకలదోషా విస్ఫుటానన్యపోషా 70

క మోహాజ్వరభైషజ్య స
మీహితకైలాసరాజ్య మేదురతేజా
జేహీయమాన దానవ
బాహాథాష్టజ్య త్రిదివపాలకపూజ్యా 71

గద్య. ఇది శ్రీమత్కాళీశవరప్రసాదలబ్ధ లబ్ధవర్ణ వర్ణనీయ కవిత్వతత్వ ధౌరేయ పెదలింగనార్య గర్భార్ణవపూర్ణిమాత్రేయ గురువరాచార్యపదారవిందమిళిందాయమాన మానస సకలవిద్వజ్జనవిధేయ రుద్రయనామధేయప్రణీతంబైన నిరంకుశోపాఖ్యానం బను మహాప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము.

శ్రీ ర స్తు.

నిరంకుశోపాఖ్యానము

చతుర్థాశ్వాసము



. మణిమణీయప
ద ం ధ స్నేహవిస్ఫురితసాయక ని
ర్వారితభుమనస్సాయక
భూ క్త్ప సావేశ కందపుసోమేశా. 1

తే. అనధరింపుము తత్త్వవిద్యావివేక
దళిత కామాదిరిపు సకలహః హైన
పులహః డిట్లని పల్కె నాభూవరేణ్య
శేఖరునితోడ వాక్యవైచిత్రి మెఱయ. 2

. ఆరీతి నతఁడు దివిష
న్నారీతిలకంబుతోడ ననువుగ సురతా
పారవ్యాపారశ్రీ
పారగభావమున భ్రాంతిపడి వర్తిలుచున్. 3

వ. ఒక్కనాఁడు తనతోడఁ గ్రీడింపఁ ద్రిదివంబున నుండి వచ్చిన యయ్యచ్చరలేమయుం దాను విలాసార్థంబుగఁ బురంబు వెడలి. 4

సీ. సరసీరుహానవీనతరసీధురసపాన
భసలసుందరగానభాసమాన
మసమానసహకారలసమానఫలవార
ససమానరతమానసమదకీర
మవనాదగణదారిపవనాలసవిహార
భపనాగవిస్ఫారభక్ష్యహార
మహిమానలనదూరహసమానసంచార
భసమాంద్యవిస్తారఫణివిహార

తే. మండితవిహంగమమురరాజహంసచంచు
దళితఫలసారజలపూరమిళితఫలిత
కలితఘనశాలిసశాలిఖండమండ
లాభరణదీప్యమానోద్యాన మొకటి. 5

తే చూచి యచ్చోటిమహిమకుఁ జోద్యపడుచు
ముమ్మరంబుగఁ బూఁదేనెమునుపు గురియ
నవ్యతరగుచ్ఛములమీఁద నళులు గ్రమ్మ
దెప్పరం బగులేఁదీఁగె చప్పరమున 6

సీ. వదనచత్వరవిస్ఫురత్వరరసజ్ఞారవా
న్నిద్రతాదిహ్యాలముద్రుజంబుఁ
గనకకకణఘుణత్కారసముత్పాత
పంచాంగుళప్రియంభావుకంబు
మధురాధరోష్ఠసమంతాన్నిపీడనా
ద్ధత్యానుకంపామితంపచంబు
నజ్ఞాతపూర్వరత్యాన్నత్యపురుష
క్రమణయాంచ్ఞావచోభ్రంలిహంబుఁ

తే. గాఁగ సురతంబు సల్పి యక్కమలముఖియు
నామహీసురతనయుండు నంతఁ జాల
నలసి వలయితనవ్యాంబరావృతాంగు
లగుచుఁ దమచేఁతలకుఁ దామె నగుచునుండి. 7

ఉ. జారినకుంతలంబులు పొసంగఁగ దువ్వుచుఁ జల్వపయ్యెదన్
దోరపుఘర్మబిందువులు దూలఁగ వీవుచు వీడియంబుక
ర్పూరపువాసనల్ దిశల బొల్పడ నించి మనోభవాహవో
దారకళావిశారదుఁడవౌదు పురా యని తన్ను మెచ్చుచోన్.

వ. యదృచ్ఛగా నభోమార్గంబునం జనునారదుం గాంచి
యాచిగురుఁబోఁడి కతం డిట్లనియె 9

సీ. కారుణ్యరసపూర్తికమనీయతనుయష్టి
చిగిరించె నా జటాశ్రీ పల్గ
నమృతఘనీసార మనఁగ నొప్పువిభూతి
ధవళితాంగమరీచి దివిఁ జెలంగ
హస్తాంబుజంబుపై నాసుషట్పదపరం
పర నాఁగ రుద్రాక్షమాల దనర
సముదంచితానందజలధి ఘూర్ణిలుమాడ్కి
మాయతాహతిచేత మహతి మ్రోయ

తే. ప్రకటతేజోవిశేషంబు బాలసూర్య
సృష్టి గావింప నయనసంతుష్టి గాఁగ
నరుగుదెంచుచు నున్నవాఁ డభ్రవీధి
నీతఁ డెవ్వాఁడు దివిజపూర్ణేందువదన. 10

క. అని యడిగిన భూసురునకుఁ
గనుసన్న యొనర్చి దేవకాంతామణియున్

మునికుంజరుం డెఱింగెను
తను రంభగ నతని విప్రతనుజాతునిగన్. 11

ఉ భూసురపుంగవుండు మునిపుంగవుఁగన్గొని యీతఁ డెవ్వఁడో
శా సురకాంత యంచుఁ బలుకం గనుఁగీలు స్వనామగోపనే
చ్ఛాసముదీర్ణతఁ బివిజసంయమియుం దెలిసెన్ ద్విజోత్సవా
భ్యాసుల సంతతోక్తపరిహాసుల వారిలమర్మకర్మముల్. 12

వ అపుడు నారదుండు తనమనంబున. 13

క. ఇది నాఁటనుండి యీతని
మదనక్రీడావిశేషమధురిమగుణసం
పద వీడఁ డిందు నిర్జర
సదనమునకు ధాత్రి విడిచి సతతము నౌరా. 14

ఉ ఉండిన నుండనీ యితనియొద్ద మనోభవకేళిలోలయై
యుండఁగమన్న నెంత యిఁక దుర్గుణదూషిత గాక మాకయో
దండ మనంగ రంభ వెలఁదానును వాఁడును వచ్చి కైతవో
ద్దండత చూపఁగాఁ దగునె తాపసముఖ్యులతోడ దుష్టతన్.

శా కానీ దీనికిఁగా నొకానొక ప్రసంగం బింద్రునొద్దన్ వచో
నూనప్రౌఢిమఁ జెప్పి కొంతకలహంబు౦ బెంచఁ జోటుండఁగా
నానాభూముల కేగ నేటికి పృథానాకంబు చేరం జనం
గా నిట్టిప్పుడె వేళయంచుఁ జనియెన్ గౌతూహలాభ్యున్నతిన్.

వ. అంత నక్కాంతాతిలకం బాతనితో ని ట్లనియె. 17

ఉ. ఎక్కడివాఁడ వోయి యొకయింత యెఱుంగవుబుద్ధికౌశలం
బెక్కడ కేగె నాలుకపయి న్నువుగింజయు నానవట్టి బ
ల్తక్కరి నారదుం డతఁడు దైవతమార్గమునందు నేగఁగా
నక్కట నన్నుఁ జేరొకనితి వాతఁడు విన్న ననర్థమొందదే.

క. ఆతఁడు విన్నప్పుడె పురు
హూతుఁడు వినుటయును బుద్ధి నూహింపు శచీ
నేత విని నేని వెత యగు
చేతయె కాఁ దెలిసికొనుము సిద్ధము గాఁగన్. 19

తే మనము చేసినసుకృతసంపద నతండు
వినక పోయిన బ్రదికితి మనఘచర్య
విన్నయప్పుడె యొకఁడు వెదకుఁ గాని
మాని పెట్టినతంత్రంబు గాన లేఁడు 20

క. ఆమాట విని యొకించుక
భూమీపతి నవ్వి మౌనిపుంగవ కరుణా
ధాముఁ డగు నారదునకే
భామామణి యింతయేల భయపడియె నొకో. 21

వ అని యడిగిన ధర్మశీలునకుఁ బులహఋం డి ట్లనియె 22

సీ. దివిజకాంతామణి యవనీస్థలంబున
కరుదెంచు టపరాధ మౌన కాద?
యరిియునుంగాక మోహావేశమున మర్త్యు
ననుభవించుట నేర మౌన కాద?
యింతమాత్రమె చాల కేప్రొద్దు వాకిలి
ననుకూల యాట తప్పౌన కాద?
యది కారణంబుగ నమరేంద్రుసేవకు
నరుగమి యాగడం బౌన కాద?

తే. చూడుమా యెన్నివిధములఁ జూచికొన్న
రంభయెడ దుండగమె ధరారమణవర్య

యది యొకింగి చేరరాదయ్యె నమరవరాని
కొండగానితనాసకు గురువు గాన. 23

తే. భూసుపర్వున కొకనాఁడ పోయి కౌఁగి
లిచ్చి రమ్మని పంపినాఁ డింతె కాని
సంతతము వానితోఁ గేళి సల్పుమనుచుఁ
బనిచెనే తన్ను లోకైకభర్తయైన. 24

క. ఈమాటలు ముని దివిజ
స్వామికి వినిపించెనేని జననాథ యతం
డే మని శాసించునో యని
యామానిని యతని కంత యలికెం జుమ్మీ 25

వ. ఇది యిట్లుండె నట నారదుండు చని యెదుట హాహా
హూహూముఖ్యవిఖ్యాత గాయనగేయనవీనమాధురీ
ఝరీతరంగనినదాయమాన మేనకాద్యప్సరసపాత్రవిచిత్ర
కంకణఝణఝణత్కార చామీకర మేఖలాకింకిణీఘుళఘుళ
నూపుర కలకలధ్వనులచే సంతసించుచు సంతతవందమాన
త్రయస్త్రింశత్కోటిదేవతాసంసేవ్యమానుండై రత్నసింహా
సనంబున నాసీనుం డై యున్నసహస్రలోచనుం గాంచి
నిలిచిన. 26

క. మునినాథుఁ గాంచి సురపతి
ప్రణుతసమారాధనార్ఘ్యపాద్యాదివిధు
ల్వినయమున నొసఁగి యర్హా
సనమునఁ గూర్చుండ నునిచి సలలితబుద్ధిన్ 27

క. మునియనుమతిఁ దానుచితా
సనమునఁ గూర్చుండి సత్ప్రసంగంబున నో

యనఘాత్మ యెచటి కరుగుచుఁ
జనుదెంచితి రిటకు నాదుజన్మఫలమునన్. 28

క. అన విని ముని దరహసితా
ననమున సురలోకనాథ నానాదేశం
జని భువిని జిత్ర మొక్కటి
గని వచ్చితి మీకుఁ దెలుపఁగాఁ బనిగలనై 29

క. మునినాథ యేమిచిత్రము
గనుగొంటివో యానతీయఁ గదవే యనిన
న్వినవోయి నముచిసూదన
యనిమిషతరుణీలలామ యవనీస్థలిలోన 30

క. అలనాఁటనుండి ద్విజునిం
గలగొని యిట రాక యుండెఁగా దానికి నా
యిలవేల్పే యిలువేలుపు
బలభేదన యేమిచెప్పఁ బనియున్న దటన్ 31

క. సురతనయులసురభోగము
నిరసింపఁగ వింటి దాని నేనుఁ గల మో
సురనాథ నిన్ను యనవలెఁ
బరిపాలన యిట్లు చేయఁ బలుపితి వనుచున్ 32

తే. కాన నీభోగసంపద ఘనము లిచట
సొంపు పెంపును రంభకు నింపు పుట్ట
దనుచుఁ దోఁచుచునున్నదో యనిమిషేంద్ర
మానవులమీఁదియధికసమ్మదము చూచి 33

చ. మనసలకూబరాదు లవమానము నొందెదరంచునాఁడె యో
యనిమిషలోకనాథ యది యాధరణీసురపుత్రుతోడ నా

డిసవచనంబులెల్లఁ బ్రకటింపను సట్టిని బైట పెట్టఁగా
మునులను మాకు నేలవిను మోహముగా కిదిదానిపాపమే.

చ. అన విని వజ్రి పుండిపడి యహానవు నారద యద్ధురాత్ము రా
లనిమిషలోకభోగభర మల్పముగాఁ దలపోయకున్న న
మ్మనుజుని బాయ కున్నె బళి మంచిది దానికి నైన గర్వముం
బెనిచితి నిన్నినాళ్లు నిఁకఁ బెద్దఱికం బొకయింత కుంచెదన్.

ఉ. ఓమునిసార్వభౌమ సరసోక్తులఁ బాపనిఖండ గాని తా
నేమని నింద సేసె జగదీడితరూపవిలాససంపదు
ద్దామశరీరులం ద్రిదశధామకుమారుల లంజసాని నే
ర్పో 'మనసశ్శునాం ఘృత మరోచక' మన్నలు కాచరించునే.

సీ. యజ్ఞతంత్రములందు హవిస్సులచేతఁ
బుంఖీభవించినపొట్టక్రొవ్వు
జగదేకసౌందర్యచాతుర్యముల చేత
దుర్వారతర మైనగర్వరేఖ
సురతనూజులతోడిసురతసంగ్గి చేఁ
గందళించినమహానందగరిమ
నిపుణత దీపించునృత్యవైఖరిచేతఁ
బెంపానహించినపెద్దఱికము
తే. సరససంగీతసాహిత్యపరిచయమును
బ్రథిమ చెందినబహుమానపాటవంబు
కొంత దివ్యులలోపలఁ గొఱఁతవడఁగఁ
గొఱఁత వెఱుంతుఁ గను దీనికొఱకుదాని. 37

వ. అని పల్కు నవసరంబున. 38

సీ. మోవిపైఁ గనిపించు ముఱువాఁడిపలునొక్కు
లోఁగిఁ జిన్ని కెంపులసొగసుఁ జూపఁ
జెక్కులపై జాఱె చెదరుకుంతలములు
మకరికాపత్త్రసంపద వహింప
జిగిగుబ్బచన్నులఁ జిటులుగంధపుసరు
ల్జిలుఁగుఁబయ్యెదలోనఁ జెంగలింప
నలువొందునును మేని నవనఖాంకురములు
బాలేందురేఖల పస హసింప
తే. జాఱుఁగొప్పున ముడిచినజాజివిరుల
తావితనతోడియచ్చరతలిరుఁబోండ్ల
కైశ్యకల్పప్రసూనసౌగంధ్య మడఁప
రంభ చనుదెంచె దేవతారాజసభకు 39

తే. వచ్చి భయభక్తు లెసఁగంగ వాసవాదు
లైనపెద్దల కొంకపాటి మానసంబు
వంచి మడిసందులను హస్తవారిజంబు
లిడి యొకించుక వెనుకకు నేగి నిల్చె 40

క. తనజాడ లన్ని యచ్చటఁ
గనివచ్చిన యట్టిమానికంగీసపున
య్యనిమిషసంయమిఁ గని య
య్యనిమిషలోచనకు హృదయ మట్టిట్టయ్యెన్. 41

ఉ. అప్పుడు వాసవుండు కడు నాగ్రహ మొప్పఁగ నత్తలోదరిం
దప్పక చూచి నిన్ను వసుధామహసూతికిఁ గౌఁగిలిచ్చి నే
నప్పుడరమ్మటంటి హాయనాజ్ఞయలంఘ్యము గానఁ గోర్కెమై
నెప్పుడు వానితోడ మది నిష్టము సల్పుచు నుండుమంటి నే?

క ఏమీ వరచామీకర
భూమీధరకిటకకుంజపుంజక్రీడా
సామీచీన్యము మానవ
ధామవిహారంబుఁ బోలదా దుష్టమతీ! 43

ఆ. చంచలింప కిట్టి సాహసకృత్యంబు
చేసినావు గాన నోసి పోయి
భయదరూపమైన పాషాణమై పుట్టు
పల్లవుఁడు వసించుపట్టణమున 44

క అని శాప మొసంగిన య
య్యనిమిషవిభుఁ జూచి రంభ యత్యంతభయం
బున సాగి మ్రొక్కి కరుణా
జనకంబుగఁ బలికె నముచిసంహారకుతోన్. 45

ఉ. ఈమహనీయశాపమున కెయ్యది యంతము దెల్పవయ్య యో
యామరలోకనాథ సదయంబుగఁజూడఁగదయ్య యోశచీ
వామదృగీశ నాకలుషవర్తన మెన్నకుమయ్య యోసుర
స్వామి యటంచు వేనగల సన్నుతి సేసిన నార్ద్రచిత్తుఁడై.

క. రమణీ! తప్పదు నావా
క్యము పాషాణత్వమొందు మదియెన్నఁటికిం
దుముదై ధరణీస్థలిఁ బగు
నమరఁగ శాపమును నాఁటి కంతము నొందున్. 47

వ పొమ్ము ధరిత్రినిం బుట్టు మని నియోగించి కొలువు
చాలించి శశికాంతుఁ డంతఃపురంబున కరిగె సురగరు
డోరగాదు లందఱుఁ దమ నివాసంబులకుఁ జనిరి తదీయ
విద్వేషిణు లగుకలభాషిణులు కొందఱు సంభృతానందులై

గృహంబున కేగిరి తదీయ సఖులగు సరోజముఖులు
గొందఱు వందురుచు వెంటన చనుదెంచి రప్పుడు రంభ
మఱిఖిలాంరంభ యై వారల మగుడించి పుడమి కేతెంచి
నిరంకుశునిం గాంచి శోకభరం బాపలేక 48

జలజముఖినవీనసుమసాయకుముందఱ మంద రామరా
చలపరిమాణ మైనబిగిచన్గవ యూర్పులఁ బిచ్చలింపఁగా
పొలవక యేడ్చె గాఢతరశోకతటాకము చాల నిండి రెం
డలుగులఁ బారెనో యనఁగన శ్రుకణంబులుజాఱఁగన్నులన్.

ఇవ్విధమున నిర్వాటిలునెవ్వగల నేడ్చునభూమణిం జూచి
యతం డిట్లనియె. ౫0

నెరయ విషాదహేతువుగ నీలెలిగన్నుల నశ్రుబిందువు
ల్దొరఁగుటెటుంగ మున్నడుకుతూహలకారణబాష్పజాలము
ల్దొరయుటె కాని నేఁడు కనుఁగొల్కులవెంబడి నశ్రుపూరము
ల్వఱదలు గట్ట నేడ్చెదవు వారిజలోచన యేర్పఱింపవే
తలఁపున మాటలం గ్రియలఁ దామరనేత్రి నిన్నె కాని యే
పొలఁతుల నొల్లనినిజము పుష్పశరాసనుఁ డేయెఱుంగు మొ
క్కలమునసున్న నేరము లొకానొకనాఁడును జేయనీయెడ
న్దెలియదు శోకహేతువు వినీలశిరోజ యెఱుంగఁ జెప్పవే.

అని యడిగినభూసురునకు
ననిమిషవేశ్యాలలామ యాద్యంతంబు
న్వినిపించి మగుడ నేడుచుఁ
దనదుప్పటి మొగము దుడిచి తగ నిట్లనియెన్ 53

ఇంతెకదా లతాంగి మఱియే మొయటంచువిషాద మొందితిం
జింతిల నేల యిప్పనికి శీఘ్రమ శాపవిముక్తి చేసెదన్

అంతో నరింప కీక్షణము ఆవయి నిల్వము భీకరంబుగా
నెంతయు నిష్ఫరంబు కడనేనయెఱుంగుదుఁ బైవిచారమున్.

చ అన విని శుష్కహాసవదనాంబుజ యై సురకాంత వల్కునో
యనుపమరూప నీమహిమ లక్షిన యాఁగద శాపమోక్షణం
బొనరఁగ నెట్లు చేసెదవొకో యొకయింత నచింపరాదె నా
మనము విషాద మార్పయొకమాటకునంటివొ లేకతథ్యమో.

వ. అని పల్కిన సతండు 56

ఆ అతిన మాట యొకటి యవ్వల నొనరించు
చేఁత యేది యైనఁ జెప్ప నేల
మాటకన్నఁ జేఁత మట్టు గాకున్నను
జేఁత ననుసరించి చెలఁగ నలదె. 57

క. నీవీమాటకు సందే
హావిర్భావంబు నొంప - బల కిరోక
గ్రావంబై పుట్టుము నా
నా వెలఁదియు నట్లు చేసె నాపురముకడన్. 58

క శతతాళదఘ్న మగున
య్యతుల గ్రావమ్ముఁ జూచి యప్పుడు భయసం
గతులై యాశ్చర్యసమా
యతులై గజగజ వడంకి రచ్చటిజనముల్. 59

క. అదిరా యౌన్నత్యభరం
బదిరా విస్తారగరిమ వీక్షింపఁగ ని
ట్లదిరా కాఠిన్యగుణం
బదిరా యిది కొండ గాక యశ్మమె తలఁపన్. 60

సీ. అస్మదాముల తోడ నాకృతి దాల్చిన
భాగ్యదేవతయొ యీప్రస్తుతంబు
కాక లోకంబెల్లఁ గబళింప వచ్చిన
యాదిశక్తియొ యీమహాద్భుతత్తు
బలిసద్మరంధ్రంబు వెలువడి యెగసిన
యురగేంద్రుఁడో యీదృఢోపలంబు
దుస్సహానిలగతిఁ దునిగి రాలినకాంచ
నాద్రిశృంగంబో యీయసిత్మరాజ
తే. మీఁసమున్నతశిల నీరజాసనాండ
సదనసంస్థాపితోజ్జ్వలస్తంభ మొక్కొ
యీభయంకరపాషాణ మినజబాహు
దండకలితసముద్దండదండ మొక్కొ 61

వ. అని యనేకప్రకారంబుల వితర్కించి యిమ్మహాదుర్ని
మిత్తంబు గాని వేఱొండు గాదని నిర్ణయించి నిజనివాసం
బుల కరిగి రంత వైపవశంబున 62

ఉ. మందరధీరుఁ డన్యనృపమర్దనుఁ డావుర మేలు రాజు శ
త్రుందముఁ డొక్కనాఁడు పరితోషభరంబున మంత్రు
లెల్లఁ జూడం దగదన్న మానక హంతొత్తు హయోత్తమ
మొక్కఁ డెక్కి వచ్చెం దురఫీలు కొన్ని తనచేరువ రా
నుపలంబుఁ జేరఁగన్. 63

క. చనుదెంచి నయనగోచర
మును వాగ్గోచరము గాక భువనాద్భుత మై
తనరుబలుతాయిఁ గనుగొన
జననాథునిమది కొంకింత జడుపుదయించెన్. 64

చ. అపు డచ్చో నొకరావిచెట్టున మనోజ్ఞాకారసంపత్తికి
న్విపరీతం బగు బ్రహ్మరాక్షసుఁడు నుద్వేగాతిరేకంబున
న్నృపచూడామణి వాపహించె సచివుల్ నిర్విణ్ణులై
మూఢుఁగాఁ, జపలాత్ముం గని పెక్కి యుండుఁ గద యస్వాషం
బులై యాపదల్. 65

క ఒకలాగున మాటలు తొక
తొకలై వెడలంగఁ జొచ్చె దుడిదుడి నెందే
నొకఁడ చనఁ దొడఁగెఁ గన్నులు
వెకలించుక చూడ సాగె భీతి దలిర్పన్ 66

సీ స్వప్నంబునం దైనఁ జాపల్య మెఱుఁగని
సార్వభౌమునకుఁ జంచలత తోఁచె
నేకాంతమున నైన నెచ్చుమాటలు లేని
వసుధేశతిలకంబు వదరఁ జొచ్చెఁ
బరిహాసమున కైన దరహాస మొందని
నరనాథుఁ డూరక నవ్వఁ బూనెఁ
దలిరాకుఁబోఁడులొద్దను వికారము లేని
ధీరుం డహేతువికారుఁ డయ్యె
తే. సూనృతమె కాని నాలుకఁ జొనుపనట్టి
నాయకాగ్రణి దబ్బఱ ల్గూయ సాగెఁ
బసిఁడిసమ్మాళిగలు లేక పాద మిడఁగ
భరముపడు రాజు బరిగాళ్లఁ బఱవ సాగె 67

క. అప్పుడు మంత్రులు కార్యము
దప్పెఁ గదా యనుచు మెల్ల ధరణీనాథున్

గప్పుక చని రంతగిపుర
మెప్పుడు చేరెదమొ యనుమనీషు దలంకెన్. 68

సీ. కాలసర్పముఁ బట్టఁగడఁగుమాంత్రికులు నా
నొడిపిన నొక్కింత యొడియఁ బాఱి
వనమదేభముఁ గట్టఁ జనెడుమావఁతులు నాఁ
దిరిగిన వెంటనే తిరుపు గట్టి
తీవ్రప్రవాహ మీఁదెడుపేఁతకాండ్రు నా
వెలిబోక కాక వెంబడిన పోయి
చిచ్చార్పఁగాఁ బోవు చెవ్వామట్టములు నాఁ
జులుకు దాఁకినఁ బోకమలియుఁ గదిసి

తే. యొకవిధంబున మంత్రులు యుక్తిచేత
బ్రహ్మరాక్షసని ద్వేశ భవసుపుత్రి
వారబహువిధచేష్టావికారశూ(
రాజవరుఁ దెచ్చి పంతగిపురంబుఁ జేసి 69

తే తోడుకొని వచ్చి యప్పులు నూడకుండ
నొక్కయేకాంతగృహమున నుండఁ జేసి
పదిలముగఁ గావలులు పెట్టి వెదకి వెదకి
మాంత్రికులఁ దోడితే నహమ్మతిని వారు. 70

సీ. ఎంతమాత్రం బిడి యీ క్షణంబున లేదు
బంతి గావించెదఁ బ్రజ్ఞ మీఱఁ
బూనిక నప్పటి పూరి మంత్రించెనేఁ
బొమ్మన్నఁ బోదె యీభూమి వెడలి
చూతుము గా పోవు బేతాళుఁ డైనను
నా పేరు విన్న నిన్నాళ్లదాఁక

దాని కేమాయె నెందాఁక నాలస్యము
తెప్పింపుఁడు విభూతి తేటగలది
తే. యనుచు నొకనాఁడు నొక్కొక్కఁ డధికముగను
నించుకటుమించుగాఁ బంతగించుకొనుచు
దశదిశాబంధనము చేసి ధరణినాథ
శేఖరునిఁ జేరి మాంత్రికశ్రేష్ఠులధిప. 71

సీ నరసింహము జపింప నరసింహకం .. జపించు
నాదిభైరవమున కిదియె సుడుపు
శతరుద్రియముఁ బూన శతరుద్రియముఁ బూను
హనుమజ్జపంబున కదియె చేయు
నీలకంఠముఁ బల్కు నీలకంఠముఁ బల్కు
నంబాస్తవంబున కదియె నెఱపు
శ్రీరామముఁ బఠింప శ్రీరామముఁ బఠించు
నష్టాక్షరిని నెన్న నదియె యెన్ను
తే నీరభద్ర మెన్న వీరభద్రమె తెచ్చు
శరభ మన్న నదియె సంగ్రహించు
మనుజనాథ యిడమమంత్రంబు లాబ్రహ్మ
రాక్షసునకు నీళ్లు ద్రాగినట్లు 72

క. మొదలఁ గడుఁ బౌరుషస్థితి
తుది నేమియు లేక జనులు దూషణ సేయన్
గదుపులు కదుపులు గట్టుచు
మది లజ్జాపరతఁ జనిరి మాంత్రికు లధిపా 73

సీ. ఐతిహాసికమాళి యనిపించు నొకవేళ
నొకవేళ హస్యతార్కికత నెఱపు

బాణినీయపుఫక్కి వాదించు నొకవేళ
నొకవేళ వేదాంత ముపచరించు
శ్రోత్రియాగ్రియవృత్తిఁ జూపించు నొకవేళ
నొకవేళఁ గడుజ్యోతిషికతఁ దనరు
సంగీతమాధురి చవిచేల్చు నొకవేళఁ
నొకవేళ సుకవితాయుక్తి వరలుఁ
తే. జదువు నొకవేళఁ గావ్యము ల్సరసఘటితి
నుడువు నొకవేళ మంత్రము లూర్జిస్త వేలు
సామవేదము నొకవేళఁ జదువుచుండుఁ
బ్రతిభ మీఱఁగ నాబ్రహ్మరాక్షసుండు. 74

వ. ఇట్లు సకలమంత్రతంత్రంబులకు నసాధ్యంబై యాబ్రహ్మరాక్షసావేశంబు సంస్తంభింపక విజృంభించులాగు చూచి ప్రధాను లెల్ల నాత్మగతంబున. 75

ఉ. మొత్తఁగఁ జొచ్చె గౌరవసమున్నతి వాయఁగ భూతవైద్యులం, దొత్తుల మొత్తినట్లు సమసంభ్రమభావము నొంది భూమిపాలోత్తము దేహముం బడలె సున్నను గార్యము లేదిఁక న్వివేకోత్తరబుద్ధిఁ జెప్పఁ డొకబుద్ధివిశేషము పెద్దలందఱున్. 76

వ. అని వితర్కించుకొను చున్నసమయంబున. 77

తే. బ్రహ్మరాక్షసువార్త నిరంకుశుండు
విని మహత్క్రాంతశాపంబు వెడలఁ ద్రోయ
నిదియె తఱి యంచు వచ్చె భూమీశమంత్రు
లున్నపని లేక చింతించుచున్నకడకు. 78

క. వచ్చి నమస్కారం బని
యచ్చోఁ గలపెద్ద లెల్ల నాదరమునఁ జో
టిచ్చి వసింపఁగఁ జేయఁగ
నచ్చతురాననకులీనుఁ డనియె నృపాలా 79

ఉ. దుందుడుకాఱి శాత్రవులదోర్బలసంపదఁ జక్కుచేసి ధా
త్రిం దనబాహుపీఠమునఁ దిన్నదనంబుగ నిల్పి భోగసం
క్రందనుఁ డై ప్రజ ల్వొగడ రాచఱికం బొనరించునట్టిశ
త్రుందము నంతవానికిని మష్టపుదైవము కీడు దెచ్చెనే 80

తే. సత్యసంధులఁ జేర్చు నసత్యపరులఁ
ద్రోచు ననఘుల రక్షించు దుష్టకర్మ
గల్గువారల శిక్షించు ఘనులఁ బెంచు
హీనులను ద్రుంచు దయ నిట్టినృపతి కలఁడె. 81

వ. అని యనేకవిధంబుల మనుజనాథు వర్ణనము చేసి పిదప
దైవంబుఁ దిట్టి తలంచిన నాకొకదైవలీల గల దంచుం బల్కి
మెల్లన శరీరంబు గగుఱుపొడవ. 82

మ. ఒకనిట్టూరుపు పుచ్చి కన్నుఁగవ నీ రుప్పొంగఁగా నావలిం
చిక రాజ్యంబులు మీఁది కెత్తి తనుపుష్టిం గంప మేపాఱ నిం
చుక యాలాపము చేసి వెక్కసముగా శోకించి శోకించి వేఁ
డుకొనంగా నొకకొంతసేపునకు నాటోపంబు సంధిల్లఁగన్.

తే. ఇపుడు పుట్టినపాషాణ మెల్లఁ గొట్టి
తుమురుగాఁ జేసి ధరణిపైఁ దూరుపెత్త
రాజుఁ బట్టినయీబ్రహ్మరాక్షసుండు
విడుచుఁగాని మఱేమిట విడువఁ డనిన. 84

క. ఇది యహా నిది గాదనియెడి
సదమలబోధంబు లేక సచివాళియహా
నిది మంచికార్యమనుచు
న్నది నెన్ని యొప్పె మతికి మతికిం బొందెన్. 85

తే. రాయి దిగులంగఁ గొట్టిన పంజాసాహలి
బ్రహ్మరాక్షసుఁ డిగునే పార్థివేంద్ర
ధరణిపైఁ 'బృహస్పతి కేవల ద్వంతకంబున'
మనిన పరిహాసవాక్యము సార్థమయ్యె 86

వ. ఇట్లు నిశ్చయించి వారు సాల భూప్రజల పిప్పించిన 87

క. శతతాళదఘ్న మగున
య్యతుల గ్రామంబుఁ జూచి యఖిల గ్రామా
గతులైన మానవులు తమ
శ్రుతసాధనవిధుల చేతఁ జూచ్చయము సేసెన్. 88

సీ. గబ్బిగుబ్బలమీఁది కస్తూరికాపంక
మాణిక్యహారపుఁ గెంపు నంటుకొనఁగ
జాళువాబంగారు జలపాలకుచ్చుపై
నోడిదాసములకాంతి జడికొనంగఁ
గులుకుఁజెక్కులలోన గురివెంద తాటంక
రోచులు చాఁగిలి మువ్వులాడ
నుడురాజు చెంగట నున్నరోహిణిమాడ్కి
మోముపై ముంగరముత్య మలర
తే. కాలఘునకల్పకైశికాకల్పకల్ప
పుష్పగంధంబు దిక్కుల బుగులుకొనఁగ

వెలఁసె పాషాణచూర్ణంబు వెడలి నాఁడు
కడలిలోపలఁ బుట్టిన క్రమము దెలిపె. 89

వ. ఈరీతి నన్నాతి రాతిపొడి వెడలి నిలిచిన సకలజనంబులు తమమనంబుల. 90

సీ. జోటజోటఁ గురియునో జుంటితేనియ మేని
నాదవునో జాబిల్లి కోదమ నుడుటి
విపరునో శృంగారరసవృష్టి కొఃప్పునఁ
దొలఁకునో యపృశంబు పలుకులందు
రాలునో కుముదపత్రములు చూపులయందు
వెడలునో సింగిణివిండ్లు బొమల
వెల్లఁబెట్టునొ పూర్ణవిధుకాంతి మొగమున
దిగపారునో పైఁడి తెలివి మేన

తే. వెడలఁ బొంగునొ నెక్కుల విమలరత్న
దర్పణద్యోతనిగనిగల్ తఱచు గాఁగ
జోడుకూడి చెలంగునో చూడఁ జూడ
గబ్బిగుబ్బలఁ గోడెజక్కవలకవలు. 91

ఉ. గుత్తపు గుబ్బలాఁడి సుమకోమలి ముద్దులగుమ్మ మల్లిపూ
గుత్తి మెఱుంగుఁదీఁగె లతకూన మనోజురవాళి జాళువా
ముత్తెపుఁగోల చంద్రకళ మోహనమంత్రము కాంతిరాశియీ
పుత్తడిబొమ్మ యేకరణిఁ బుట్టునొకో యుపలంపుధూళిలోన్.

సీ. జిలుఁగుఁబయ్యెద జాఱఁ జికిలిగుబ్బలకాంతి
దిగపార దిశ లెల్లఁ దెలివిఁ బఱప
నలవోక గాఁ జూడ నసమాస్త్రనిశితమా
ర్గణపరంపర లొక్కరాశిఁ బడఁగఁ

కరపంకజము లూఁపఁ గనకకంకణఝణ
  నాదసంపద సమానముగఁ జెలఁగఁ
బ్రతిపదంబున నూపురఝళంఝళవిరా
  మున మూఁగఁబడి హంసములు దొలంగఁ
తే. దనరు చాతుర్యధుర్యసౌందర్యరేఖఁ
దగిలి పీడనచూపులు మరలు డుగియు
రాక మర్త్యుల వెంటాడి రా నమర్త్య
నీరజాక్షి నిరంకుశుఁ జేర వచ్చె 93

క. చనుదెంచి వచ్చి నిల్చిన
వనజేక్షణఁ గౌఁగిలించి వసుధాసురనం
దనుఁడు వసనాంచలాశ్రులు
కొనగోరఁ దొలంగ మీటుకొనుచుం బల్కెన్ 94

క. నాకై లోకైకస్తు
త్యాకారము జాతిలోన నణఁగించి మనో
వ్యాకీర్ణశోకభరమున
నాకులపడి యుండనేల నో తరళాక్షి. 95

వ. అని విని యయ్యరవిందదళాయతాక్షి భూసురనందనున
కి ట్లనియె 96

సీ. నలునకా శనిచేతియలఁత హరిశ్చంద్ర
  మహిపాలమౌళికా మాలకొల్వు
రోహిణీభర్తకా రాహువుచేఁ బడుపాటు
  పంచసాయకునకా భస్మ మగుట
వనజసంభవునంతవానికా తలపోక
  పాకశాసనునకా బ్రహ్మహత్య

యరవిందనేత్రునకా బోయచేఁ జావు
హరునకా భిక్షాటనాసక్తి

తే. ఘనుఁడు రామనృపాలునకా తలంప
నుత్కటంబైన పత్నీవియోగదుఃఖ
మెంతవారికి గాని మహీసురేంద్ర
కర్మ మనుభవనీయంబు గాక పోదు 97

క. ఆపద లెవ్వరికైనన్
బ్రాపింపక పోవు వానిఁ బాయఁగ మఱలన్
బ్రాపగుచుట్టము గలుగుట
పో పుణ్యవిపాకఫలము భూసురవర్యా. 98

ఉ. ఆపదకైన బంధుజన మక్కఱదీర్చు ధనంబు రోగమున్
బాపఁగఁజాలు నౌషధము పాపవిముక్తినిఁ జేయుపుత్రుఁ
డున్, గోపమడంచు తెల్వి బుధకోటికి మెచ్చగువిద్య దీన
సం,తాపముఁ జూడలేనిదయ దైవవశంబునఁ గాక కల్గునే?

తే. నాకు నినువంటి వినయనిర్ణయధురీణు
పొందు గలుగంగఁ గాదె యోభూసురేంద్ర
పాకశాసనదత్తశాపము తొలంగె
వరతరంబైన నిర్జరత్వంబు గంటి 100

క. అని పలికి ధారుణీసుర
తనయాగ్రణి పూర్వమైనదయు తప్పకుమీ
నిను మఱవ నేనెపత్తున్
గనియుం గనకుండఁ గా నొకానొకపళన్. 101

చ. వినయగుణోత్తరుఁడవు వివేకసమగ్రుఁడ వార్యకోటిలో
ఘనుఁడవు నీతిశాలివి గాక మనోహరమూర్తి వెంతయున్

వనితకు నిన్నువంటిమగవానికఁ బుంగిలి గల్గుటల్ మనం
బునఁ దలపోయఁ బూర్వకృత్యపుణ్యవిపాకము గాక
కొంచెమే? 102

క. తనువుం దనువుం గూడుట
ఘనతరసంసర్గఫలము గాదు తలంపన్
మనముల్ మనముం గూడుట
యనుపమసంసర్గమహిమ యనని సురేంద్రా 103

క. అవి గాక మనకు మఱియుం
మఱియుంగలసినది యింక మఱపులు గలవే
ముద మొదవఁ బోయి వచ్చెదఁ
ద్రిదివంబున కనుచు రంభ దివికిం జనియెన్ 104

సీ. చామరగ్రాహిణీస్వర్ణకంకణఝణ
త్కారపోషితనటీకటకనినదుఁ
దనులతాముకుళమేధావిధాయక సారి
గాయకగేయసంకలితపులకు
ధవళసారసలసత్కాసారమంగళకార
ణాంబకాంబుజసహస్రాంచితాంగు
వర్ణితదోర్గతాస్వస్తికాంచదామోషి
దభిరామకాంతిభాగభయభాగు

తే. నిర్జరాచార్యజల్పితనీతిశాస్త్ర
వచనకంపితమూర్ధపార్శ్వప్రవిష్ట
రత్నమయకుండలప్రభారాజమానుఁ
నింద్రుఁ జేరంగవచ్చెఁ బూర్ణేందువదన 105

క. చనువెంచి మ్రొక్కి నిలిచిన
వనితామణిఁ జూచె దివిజవల్లభుఁడు రవు
ల్కొనుకోపవహ్నికీలల
కును బొమముడి ధూమపంక్తి కొదువం దీర్పన్. 106

వ ఇవ్విధంబునఁ గోపోద్రిక్తంబుగాఁ జూచి యిట్లనియె 107

ఆ లంజ విటుఁ డొనర్చులాలనభరమున
మఱచె నేమొ కాక మమ్ము లక్ష్య
పెట్టదో ప్రభావపేశలత్వమున లే
కున్న శాపభీతి నొందకున్నె? 108

వ. అని రంభ నుద్దేశించి. 109

ఆ తొలుతఁ జేసినట్టి దుష్టకర్మంబున
సంగ్రహింపరానిశాప మొంద
సద్రసంపునడకఁ జరియింపు మిపుడైన
మగువయోజ మాన మందు గలదె? 110

క భూవలయంబునఁ బలురా
యై వెలయు మటన్న విభవమాసపడి దివిఁ
ని వెంతచుట్లఁబెట్టినఁ
బోవునె శాపంబు భోగమునఁగా కబలా. 111

క. అని కోపగించి పలికిన
యనిమిషవిభుసకును మ్రొక్కి యది వినిపించెఁ
దను శపియించుట మొదలుగ
ఘనతరశాపోపశాంతి గడవల గాఁగన్. 112

క ఓహో యింతయుపాయస
మీహితుఁడా విప్రసూతి యటుఁ గాకున్నఁ

సాహసికుఁడై జయించునె
యాహా! నెయ్యంబుతోడ హాసజూదమునన్. 113

మ. సొగటాలాడి హరుం జయించినజనస్తోత్రవ్యచారిత్రుఁడా
జగతీదేవకుమారుఁ డాతనికి నీశాపంబు వారించు టొం
త గణింపం గనుఁగో ముదం బొదవె నద్ధాత్రీసురుం జూత
మం,చు గజశ్రేష్ఠము నెక్కి వచ్చె హరి యస్తోకోన్నతిక్షా
త్రికిన్. 114

క. సురరాజు వచ్చెఁ జను దెం
చిరి తమ తమ వాహనములు చెలఁగఁగ విద్యా
ధరగుహ్యకాప్సరోగ కి
న్నరరక్షోయక్షసిద్ధనాకనివాసుల్. 115

వ. అట్లు దనకుం బ్రసన్నుఁడైనదేవేంద్రునకు దండప్రణా
మంబులు చేసి యాభూసురనందనుం డిట్లనియె. 116

సీ. బలవృత్రనముచిజంభపులోమముఖదైత్య
వనవహ్ని హేతి యెవ్వాని హేతి
చిత్రసంగరజయశ్రీకరగ్రహణాని
ర్వాహణవిహస్త మెవ్వానిహస్త
మనఘుకశ్యపాత్మఘనతరైశ్వర్యని
ర్వ్యథపుణ్యలోక మెవ్వానిలోక
మసమానకారుణ్యరసవర్షిలోచన
వనజనికాయ మెవ్వానికాయ

తే. మమరవనమధ్యకేళిసౌధాంతరాళ
వర్ణ్యతరసంప్రచరణ మెవ్వానిచరణ

మట్టిలోకైకవందితు నప్రమేయు
నిన్ను వర్ణింపఁగా నేర్తునే సురేంద్ర 117

శా. వంశారణ్యముఁ గాల్చు పావకుగతిన్ వర్ధిష్ణువై విద్విష
ద్వంశారణ్యము నిర్దహించు భవదుద్దామప్రతాపాగ్ని శీ
తాంశుస్ఫూర్తులు సంశ్రితావళికి నీయాకారరేఖల్ త్రయ
స్త్రింశత్కోటిసురస్వనాథుఁడవు కీర్తింపన్నినున్ శక్యమే

తే. తగఁ బరాగము గప్పినతమ్మికొలను
మాడ్కి హరిచందనాలిప్త మగుచు వేయుఁ
గనులతో నొప్పు నీయుదగ్రప్రదీప్త
తనువుఁ గీర్తింప నేర్తునే యనిమిషేంద్ర 119

వ. అని యనేకప్రకారంబులం గీర్తింప నన్నిలింపసార్వ
భౌముండు 120

ఉ. మెచ్చితి నీప్రవీణతకు మేలు ధరాసురవర్య వేఁడుకో
మిచ్చెద నీయభీష్టమన నెంతయు సమ్మదమంది వాంఛితం
బిచ్చెదవేని నాకనిమిషేశ్వర యీధరణీతలేశ్వరున్
సచ్చరితాగ్రగణ్యు గ్రహసంభృతు నిగ్రహుఁ జేసి కావవే.

చ. అననిది యెంతమాత్రము ధరాసురనందన వేఁడుమింక నొం
డనుపమమైన కోర్కి యన నాబలసూదనుతోడ బ్రాహ్మణుం
డనిమిషలోకనాథ విబుధాబ్జముఖీమణి రంభపట్టునన్
జన దభిలాష మేమియును సాహసగంధిని నాకొసంగవే

ఉ. నా విని నవ్వి యవ్విబుధనాయకుఁ డిట్లను విప్రసూతితో
నోవిటసార్వభౌమ వికచోత్పలలోచన రంభ నిత్యుఁ గా
కావసుధాస్థలిన్ గవిజకాంతల కుండఁగ రాదు వచ్చుచుం
బోవుచు నుండు భూతలికి భోగముఁ జేకొను పూర్వరీతిగన్

వ. అని యనేకదండప్రణామంబులు సేసి నిలిచిన. 124

శా. రింఖాపాతమునం జదల్ గదల నిర్విచ్ఛేదవారానిల
ప్రేంఖద్వాతపరంపరల్ దెసల నాభీలంబుగాఁ బర్వ వై
శృంఖల్యంబునఁ బట్టపల్లవసిరుల్ చేర్వార నుచ్చైశ్శ్రవః
కంఖాణంబు గదల్చె వాసవుఁడు దిక్పాలాదిసంసేవ్యుఁడై

సీ. అప్పు డారాజు భూతావేశనిర్ముక్త
దేహుఁడై కాంతిసందీప్తుఁ డయ్యెఁ
దదనంతరమున రత్నంబుల నభిషిక్తుఁ
జేసిరి మంత్రులు భూసురేంద్రు
నాపిమ్మట నృపాలకాంతగిపురస్త్రీలు
తమతమసొమ్ము నెంతయు నొసంగి
రటుతరువాత దేవాంగనామణి యగు
రంభ యేతెంచి సురంభ మొదవ
తే. గ్రుచ్చి కౌఁగిటఁ జేర్చి యోగుణసముద్ర
నీకతన శాపమోక్షంబు నాకు దొరకె
నీవలన నచ్చరలలోన నెర గంటి
నిన్నుఁ గూరిచి హరియు మన్నించె నన్ను. 126

క. వినవోయి నిరంకుశ నీ
కును నాకును లోకభర్త కూర్చినయిష్టం
బునఁ బాయ మని యెఱుంగుము
చనిమొద నిప్పటికి మగిడ చనుదెంతుఁ జుమీ. 127

క. అని యనిమిషభామిని పో
యినపిమ్మటఁ దల్లిదండ్రు లెంతో సంతో

షనికాంతహృదయులై నపు
త్రునిఁ గౌఁగిటఁ జేర్చి పులకధూర్వహతనులై. 128

క. తనయా నిన్నింత నయా
ధ్యుని ప్రాప్త మెఱుంగ లేక యొకమానవమా
త్రునిఁ గాఁగఁ జూచి నిరసిం
చినయపరాధంబు నాకసి క్షమింపఁగ దే 129

సీ. ఒకనికి శక్యమే యురగభూపణులోడ
నలఘుచాతురి జూదమాడి గెలువ
గెలిచెఁ బో యొకనికిఁ దెలియునే సామాన్య
రమణుల నడుగకె రంభ నడుగ
నడిగెఁబో యొకనికి నలవియే సురకాంత
లాలించి భూమి నిల్లాలిఁ జేయఁ
జేసెఁ బో యొకనికిఁ జెల్లునే చిరభోగ
మగునింద్రశాపంబు నపుడె మాన్ప

తే. నీకుఁ దక్కఁగ వికచనాళీకలోచ
నామనోహరదేహసౌందర్యధుర్య
తానివారితశీతలధామసోమ
ధరకృపాపాత్ర పుత్ర కందర్పదర్ప 130

క. అని వినుతి సేయుజననీ
జనకుల బహుళార్థములను సంతుష్టులుగా
నొనరించి రంభ యనుమతిఁ
దనయంగనయందు సునయతనయులఁ గాంచెన్. 131

వ. మఱియు నతండు వృషవాహనపదధ్యానాసక్త మాన
సత్త్వపరాయణ పరిప్రాప్తవిజ్ఞానపాటవంబున నేకవాక్య

ప్రతిష్ఠాపనాచార్యుండును ద్విజవంశపావనుండును త్రివర్గ
నిరతుండును జతుర్వేదపారాయణుండును బంచశరాకా
రుండును షట్శాస్త్రపారీణుండును సప్తార్చితేజుండును నష్ట
భోగసంపన్నుండును నవనిధానసంపన్నుండును దశదిశా
పూరకకీర్తిమండలుండు నై చెలంగె 132

క. ఎలువంటిదురాచారున
కెటువంటిజగత్ప్రసిద్ధి యెటుఁగలిగె రాజా
యటుఁగాన౯ బూర్వపుణ్యో
త్కటభాగ్యం బల్పు నైన ఘనుఁ గావించున్. 133

చ. అని ముని ధర్మశీలవసుధాధిపమౌళిక నేర్పరించి చె
ప్పినకథ బాల్యచాపలము పెంపున స్వామికి విన్నవించితి౯
జనకుఁడు బాలుఁ డాడినపశబ్దవచోనివహంబుచేత నె
మ్మనమున మోదమందుక్రియ మామకవాక్కుల సంత
సిల్లుమీ 134

మ. మదనధ్వంసక తారభూమిధరధామా ధామధామాక్షసం
మదసంధాయక దివ్యనామ నిజవామావామవామాంగదు
ర్మదదంతావళదానవప్రవరభీమా భీమభీమత్వసం
పదగారీకృతదుష్టదైత్య ధృతసోమా సోమసోమేశ్వరా. 135

శా. భస్మోద్ధూళితదేహపోషణకళాధారిణ వారాకరా
కస్మాదుత్థితకాలకూటవిషదిగ్ధగ్రీవ పాదాంబుజా
తస్మత్తృప్రవ్రజకల్పభూజ కరుణాధన్యేక్షణా సేవమా
నాస్మత్పౌత్రకమత్తమాభవకనాగాఖ్యాంకలింగాహ్వయా.

క. అతులతపస్సోమవార
వ్రతనియమధురీణహృదయవారిజ సాధ్వీ

శతవినుత చెన్నమాంబా
ప్రతిదినసంసేవ్యమానపదపంకేజా. 137

గద్య ఇది శ్రీమత్కాళీవర ప్రసాదలబ్ధవర్ణవర్ణనీయకవిత్వతత్త్వధౌరేయ పెదలింగనార్యగర్భార్ణవపౌర్ణిమాత్రేయ గురువరాచార్యపదారవిందమిళిందాయమానమానస సకలవిద్వజ్జనవిధేయ రుద్రయనామధేయ ప్రణీతంబైన నిరంకుశోపాఖ్యానంబను మహాప్రబంధమ్మునందు సర్వంబుః జతుర్థాశ్వాసము.



చెన్నపురి. వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.—1937

పద్యకావ్యములు.



		ప్రతి 1-కి రు
అచ్చతెనుఁగురామాయణము, తిమ్మకవిప్రణీతము, శుద్ధప్రతి		
అప్పకవీయము, శ్రీ గిడుగు రామమూర్తిపంతులుగారి విమర్శతో నున్నది	...	
ఆముక్తమాల్యద, (విష్ణుచిత్తీయము) వావిళ్ల రామస్వామి శాస్త్రిగారివ్యాఖ్యానముతో మేలుకాగితముమీఁద చక్కఁగ మరల ముద్రించినారము	...	
ఆంధ్రభాగవతము, పోతనామాత్యప్రణీతము, ఇదివఱకు ముద్రితమైనప్రతులకన్న అన్నివిధముల బాగుగనున్నది		5
డిటో అత్యుత్తమప్రతి, 2 సంపుటములు	...	7
డిటో 3 సంపుటములు	...	8
శ్రీమదాంధ్రమహాభారతము, పద్యకావ్యములు —		
7 సంపుటముల ప్రతి	...	14
3 సంపుటముల ప్రతి	...	13
ఆది, సభాపర్వములుగల సంపుటము	...	2
ఆరణ్యపర్వము ,,	...	2
విరాటోద్యోగపర్వములు ,,	...	2
భీష్మద్రోణపర్వములు ,,	..	2
కర్ణశల్యసౌప్తికస్త్రీపర్వములు ,,	...	2
శాంతిపర్వము ,,	...	2
ఆనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థానిక, స్వర్గారోహణపర్వములుగల సంపుటము		2
ఆదిపంచకము, ఒకటేసంపుటము	...	5
యుద్ధపంచకము, స్త్రీపర్వముగల సంపుటము	...	3
శాంతిసప్తకము	...	3

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
292, ఎస్ప్లనేడ్, చెన్న.

	ప్రతి 1-కి రూ.	అ.
చిత్రభారతము, చరిగొండ ధర్మనకృతము ...	1	4
చెన్నబసవపురాణము, పాపకవికృతము ...	1	2
ఛందోదర్పణము, (అనంతునిఛందము) ...	0	14
జైమినిభారతము, అశ్వమేధపర్వము ...	1	0
దశకుమారచరిత్రము, కేతనకవికృతము ...	1	8
దశావతారచరిత్ర, చక్కనికూర్పు ...	2	0
నరసభూపాలీయము, అట్టబైండు ...	0	10
నలచరిత్ర ద్విపద, చక్రపురిరాఘవాచార్యప్రణీతము, కాలికో	0	14
నిర్వచనోత్తరరామాయణము, తిక్కనామాత్యప్రణీతము ...	1	0
నీలాసుందరీపరిణయము, కూచిమంచి తిమ్మకవికృతము ...	0	4
నృసింహపురాణము, ఎఱ్ఱాప్రగ్గడ క్రొత్తకూర్పు ...	1	0
ప్రభావతీప్రద్యుమ్నము, పింగలిసూరన ...	0	10
పంచతంత్రము, నారాయణకవికృతము ...	0	12
డిటో వేంకటనాథరాజకవికృతము ...	1	4
పారిజాతాపహరణము చిన్నసైజు, క్రొత్తకూర్పు ...	0	8
డిటో సటీక ...	3	0
బసవపురాణము, పిడుపర్తి సోమనాథప్రణీతము ...	2	4
బ్రహ్మోత్తరఖండము, దామెర్ల వేంకటభూపాలవిరచితము...	1	0
భాస్కరరామాయణము, చక్కని క్రొత్తకూర్పు	4	0
మనుచరిత్ర, సటీక, వావిళ్ల రామస్వామిశాస్త్రిగారి వ్యాఖ్యానముతో చిన్నసైజున మేలుకాగితములమీద స్ఫుటమైన అక్షరములతో చక్కఁగ ముద్రితము. ...	2	0
మార్కండేయపురాణము, మారనకృతము ...	1	12
యయాతిచరిత్రము, పొన్నిగంటి తెలగనార్యప్రణీతము ...	0	14
రంగనాథరామాయణము, ద్విపద, చక్కని క్రొత్తకూర్పు ...	2	8
రంగరాయచరిత్రము, దిట్టకవి నారాయణకవిప్రణీతము ...	0	8

రాఘవ పాండవీయము, సటీక, ద్వ్యర్థిప్రబంధరాజము ...
రాజశేఖరవిలాసము, కూచిమంచి తిమ్మకవి ...
రామరాజీయము, (నరపతివిజయము) వెంకయ్యప్రణీతము...
రామాభ్యుదయము, అయ్యలరాజు రామభద్రకవి ...
డిటో కాలికోబైండు ...
రుక్మిణీపరిణయము, శుద్ధప్రతి, కూచిమంచి తిమ్మకవి ...
డిటో కాలికోబైండు ...
రుక్మాంగదచరిత్ర (ఏకాదశీమాహాత్మ్యము) ప్రౌఢకవి మల్లన
డిటో కాలికోబైండు ...
లంకావిజయము, (రావణదమ్మీయము) పిండిప్రోలు లక్ష్మణ
కవికృతము, టీకాతాత్పర్యసహితము ...
డిటో కాలికోబైండు ...
వసుచరిత్ర, సటీక, రామరాజభూషణప్రణీతము, అనేకనూత
నాంశములుగల చక్కని క్రొత్తకూర్పు ...
వాసిష్ఠరామాయణము, ద్విపద, తరిగొండ వెంకమ్మ ...
విక్రమార్కచరిత్ర, జక్కనప్రణీతము ...
డిటో కాలికోబైండు ...
విష్ణుపురాణము, వెన్నెలకంటి సూరనార్యప్రణీతము, లఘు
టిప్పణీసహితము క్రొత్తకూర్పు ...
వివేకసింధువు, కొండనార్యప్రణీతము ...
విజయవిలాసము, చేమకూర వేంకటకవికృతము ...

ఇవిగాక అనేక సంస్కృతాంధ్రగ్రంథములు, నాగరిలిపిగ్ర
వావిళ్ల వాచకములు, గణితములు, అరవగ్రంథములు యిచ్చటదొరక

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
292, ఎస్ప్లనేడ్, చె